వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
మంగళవారం 15, నవంబర్, 2022 16 పేజీలు



## ప్రజావాణిలోని దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి



జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య

16లో..

## సిగరెట్ అమ్మకాలపై ఆంక్షలు



2 లో..

ప్రభాతవార్త ప్రతినిధి - వరంగల్:
దేశంలో సిగరెట్ల వినియోగంపై కేంద్ర ప్రభుత్వం మరిన్ని ఆంక్షలు తేనున్నది. ఈమేరకు ముసాయిదా సిద్ధమైంది. 2015 చట్టం ద్వారా 18 ఏళ్ళ వయస్సు నిండని వారికి విక్రయాల నిషేధమనే నిబంధన ఇప్పటిదాకా అమలులో ఉండగా...దీన్ని 21 ఏళ్ళకు పెంచారు. అంతేకాకుండా లూజ్ సిగరెట్లను కూడా విక్రయించకూడదని నిర్దేశించారు.

- 21 సంవత్సరాల లోపు వారికి విక్రయించరాదు
- ఇకపై స్మోకింగ్ జోన్ల కేటాయింపు
- అక్రమ తయారీ కేంద్రాలపై నిఘా
- చట్టాన్ని పగడ్బందీగా అమలు చేసేందుకు కృషి



## బంగారు భవిష్యత్ కోసం కేసీఆర్ బాటలు

### బాలల దినోత్సవంలో మంత్రి ఎర్రబెల్లి



8లో..

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :
నేటి బాలలే రేపటి పౌరులు అనే మాటలను నిజంచేస్తూ సీఎం కేసీఆర్ నేతృత్వంలో తెలంగాణ రాష్ట్రంలో బాలల బంగారు భవిష్యత్‌కోసం బాటలు వేస్తున్నారని మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. జనగామ జిల్లా దేవరుప్పుల మండలకేంద్రంలోగల కస్తూర్బా స్కూల్‌లో బాలల దినోత్సవం సందర్భంగా మంత్రి దయాకర్‌రావు కేక్ కట్‌చేసి వేడుకల్లో పాల్గొన్నారు. అనంతరం దేవరుప్పులలోని ఓ స్కూల్‌లోని విద్యార్థులకు చాక్లెట్లను పంపిణీ చేశారు.

## కాలేజీ పేరుతో కాఠిన్యం

- మెడికల్ కాలేజీ కోసం బలవంతంగా తీసుకున్న ప్రభుత్వం
- భూమికోసం పోరాడి 3నెలలు జైల్లోనే
- భూమికి బదులు మరోచోట భూమిని చూపించాలని వేడుకోలు
- అసలు మీకు భూమే లేదన్న మంత్రి
- 1954నుండి రికార్డుల్లో గిరిజనుల పేరుమీదనే భూమి
- పట్టాతోపాటు ధరణిలో నమోదును చూపించిన బాధితులు
- గిరిజనుల గోడును పట్టించుకోని గిరిజన మంత్రి, యంపి, ఎమ్మెల్యేలు



2లో..

ప్రభాతవార్తప్రతినిధి మహబూబాబాద్
ఒకవైపు పోడు సాగులో ఉన్న గిరిజనులకు ఆభూమిపై హక్కు కల్పిస్తామని ప్రభుత్వం చెప్పి ఆ మేరకు సర్వేకూడా పూర్తిచేశారు. కాని ఇదేమి చిత్రమో నాటి ప్రభుత్వం భూమిలేని గిరిజనులకు ప్రభుత్వ భూమిని ఇస్తే ఆ భూమిని ప్రభుత్వమే బలవంతంగా లాక్కుంది, ఏలాంటి రాజకీయ అండలేని నిరుపేద గిరిజనులు ప్రభుత్వంతో డీకొనే శక్తిలేని ఆ గిరిజనులు తమ నుండి ఎంత భూమిని తీసుకున్నారో ఆమేరకు ప్రత్యామ్నయంగా మరోచోట భూమి చూపించాలని వేడుకుంటే కనీసం స్పందించలేదు.

### అసైన్డ్ భూములను

ప్రభాతవార్తకు స్పందన

## పరిశీలించిన రెవెన్యూ అధికారులు

ప్రభాతవార్త ప్రతినిధి - వరంగల్:
అసైన్డ్ భూములపై రియల్టర్ల కన్ను పడి కబ్జాకు గురవుతుందని, నిరుపేద దళిత కుటుంబాలకు చెందాల్సిన ఈ భూములు కారుచౌకగా కొని కోట్ల వ్యాపారం చేస్తున్నారని సోమవారం ప్రభాతవార్తలో వెలువడిన కథనానికి స్పందించిన నెక్కొండ తహశీల్దార్ డీఎస్.వెంకన్న ఆదేశాల మేరకు రెవిన్యూ సర్వేయర్‌ను పంపించి సర్వే చేయించి వివరాలు తెలుసుకున్నారు.



2 లో..

ములుగు, ప్రభాతవార్త :
గుత్తి కోయల సంక్షమమే పోలీసుల లక్ష్యమని ములుగు ఎస్పీ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ అన్నారు. ములుగు జిల్లాలోని పస్రా గ్రామంలోని పిఎస్ఆర్ గార్డెన్‌లో జిల్లా పోలీసులచే సోమవారం మెగా ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ములుగు సబ్ డివిజన్‌లోని ఆదివాసీ గ్రామాల నుండి సుమారు 700 మందికి పైగా గిరిజనులు తరలివచ్చారు.

- గుత్తికోయల ఆరోగ్యానికి ఉచిత వైద్య శిబిరం
- గుత్తి కోయల సంక్షేమమే పోలీసుల లక్ష్యం
- ములుగు ఎస్పీ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్

## గిరిపుత్రుల సేవలో పోలీస్ బాసులు



16లో..

# సిగరెట్ అమ్మకాలపై ఆంక్షలు

(మొదటి పేజీ తరువాయి..)

బార్లు, రెస్టారెంట్లు, విమానాశ్రయాల్లో పొగత్రాగేవారికోసమని ప్రత్యేక గదులు పెట్టి "స్మోకింగ్ జోన్" ఏర్పాటు చేసేవారు. ఇకపై ఈ వెసులుబాటు కూడా ఉండదు. ఎలాంటి బహిరంగ ప్రదేశాల్లోనూ అవకాశం ఇవ్వరు. దేశంలో ఇప్పటికే అనుమతింపబడిన సిగరెట్ల కంపెనీలకు చెందిన ఉత్పత్తి, డిస్ట్రిబ్యూషన్, సప్లయ్, ఇలా ఏ విభాగమైనా సరే పత్రికల్లో లేదా హోర్డింగుల్లో ప్రకటనలు (ఎడ్వర్టయిజ్‌మెంట్లు) ఇవ్వకూడదు. అంతే కాకుండా ఈ సిగరెట్ల తయారీలో ప్రభుత్వ అనుమతులు లేకుండా సాగుతున్న తయారీ వినియోగంమీద కూడా కొత్త చట్టంలో ప్రత్యేక దృష్టి పెట్టారు. ఇదే చాలా ప్రధానమైంది. ఎందుకంటే సర్కార్ ఖజానాకి సాలీనా కోటానుకోట్ల ఆదాయానికి ఈ చీకటి ఉత్పత్తి గండి కొడుతున్నట్లు చెబుతున్నారు. దీన్ని లోతుగా అధ్యయనం చేయగా..,సర్కార్‌కే దిమ్మతిరిగే విషయాలు వెలుగులోకి వచ్చాయట. ఆ ఆసక్తికర పర్యవసానాలేంటో ఒక్కసారి గమనిద్దాం.

**అనధికారిక సిగరెట్ల తయారీ అనర్థాలు తెస్తున్నది :**

భారతదేశ వ్యాప్తంగా ప్రతీ ఏటా జరుగుతున్న పొగాకు వినియోగంలో సిగరెట్ల తయారీ వాటా కేవలం 9 శాతం మాత్రమే. తత్తిమా 91శాతం పొగాకు ఉత్పత్తి యావత్తూ చూయింగ్ టొబాకో, బీడీలు, ఖైనీలు, అక్రమ సిగరెట్ల తయారీ వంటి వాటికే వాడుతున్నారు. ఈ 91 శాతం వాటాలో దొంగ సిగరెట్ల షేర్ 21 శాతానికి పైబడి ఉంటున్నదని ఆందోళన పడుతున్నారు. ఎందుకంటే అనుమతులున్న సిగరెట్ల కంపెనీ ఉత్పత్తులమీద మాత్రమే మనకు పన్నుల రూపంలో ఆదాయం వస్తుంది. కానీ లెక్కల్లోకి రాని చీకటి వ్యాపారంతో మన ఖజానాకి పెద్దచిల్లు పడుతున్నదన్నమాట. ఈ లావాదేవీలను కూడా చూద్దాం. దేశంలో పండే మొత్తం పొగాకులో కేవలం 9 శాతం మాత్రమే సిగరెట్ల తయారీకి వాడుతున్నారు. కానీ మిగిలిన 91శాతం టొబాకో ప్రొడక్ట్‌ల మీద వచ్చే పన్నుల కన్నా..,కేవలం ఈ 9శాతం వినియోగంమీదనే 41 రెట్ల ఆదాయం సమకూరుతున్నదట. 1981-1982 గణాంకాల ప్రకారం దేశీయ పొగాకు ఉత్పత్తిలో సాలీనా సిగరెట్ల తయారీకి 86 మిలియన్ కిలోలను వినియోగించగా, అదే 1919-1920 ఆర్థిక సంవత్సరానికల్లా ఇది కేవలం 56 మిలియన్ కిలోలకు పడిపోయి.., -35శాతంగా నమోదయింది. అదే సమయంలో 1981-1982లో (సిగరెట్లకు పోగా మిగిలిన 91 శాతం పొగాకు ఉత్పత్తి) 320 మిలియన్ కిలోలుండగా, అదే 2019.2020 నాటికల్లా ఏకంగా 537 మిలియన్ కిలోలకు ఎగబాకింది. ఇక్కడ 68శాతం అదనపు వృద్ధిరేటు నమోదయింది. దీన్ని బట్టి అర్థమవుతున్నదేమంటే ముడి పొగాకు వాడకం మాత్రం పెరిగింది. అధికారిక సిగరెట్ల తయారీ వినియోగపు శాతం బాగా పడిపోయింది. దీని వెనుక పెద్ద చీకటి వ్యాపారం నడుస్తున్నదని, పెద్దఎత్తున లైసెన్స్‌లేని సిగరెట్ల తయారీ..,వినియోగం విపరీతంగా పెరిగి, నియంత్రణ లేకపోవడం వల్ల పన్నుల్లో భారీ కోతలు పడుతున్నాయని సర్కార్ గ్రహించింది. సాలీనా ప్రపంచ సిగరెట్ వినియోగం 69శాతం ఉండగా, ఇందులో భారతదేశపు వాటా కేవలం 2 శాతంగా చూపించారు. ఐతే ఈ నివేదికలు పూర్తిగా వాస్తవిక విరుద్ధం. కేవలం అధికారిక సిగరెట్ కంపెనీల ఆడిటింగ్స్ ఆధారంగా మాత్రమే ఈ గణాంకాలు తీస్తారు. చీకటి ఉత్పత్తి దారుల వ్యాపారం ఇందులోకి రాదు. అందువల్ల రెవెన్యూమీద కోలుకోలేని దెబ్బ పడుతున్నదట. 2011-2012 ఆర్థిక సంవత్సరంలో సిగరెట్లమీద మన దేశానికి ఏటా 152.86బిలియన్ ఇండియన్ రూపీస్ ఆదాయం కాగా, అది 2019-2020 నాటికల్లా 348.34 ఐబిఆర్ కి చేరింది. ఈవృద్ధిరేటు చాలదని, ఇదింకా బాగా పెరగాలని ఆర్థిక నిపుణులు ప్రభుత్వానికి నివేదించారు. అక్రమ సిగరెట్ల తయారీలపై గట్టి నిఘా పెట్టాలని తాజా ముసాయిదాలో పొందుపరిచారు. అలానే నిబంధనలన్నీ కట్టుదిట్టంగా అమలయ్యేలా క్షేత్రస్థాయిలో అనేక మార్పులు తేవాలని కూడా నిర్దేశించారు.

# కాలేజీ పేరుతో కాఠిన్యం

(మొదటి పేజీ తరువాయి..)



అందరూ గిరిజన ప్రజాప్రతినిదలు, ఆపై గిరిజన మంత్రి ఉన్నప్పటికి గిరిజనులకు న్యాయం జరగలేదు భూమి బదులు భూమిరాలేదు. మహబూబాబాద్ జిల్లాకేంద్రంలో ప్రభుత్వం మెడికల్ కాలేజి నిర్మాణం కోసం బాబునాయక్ తండా, సక్రాంతండాకు చెందిన గిరిజనుల భూమిని గుంజుకుని అందులో నిర్మాణం చేపట్టారు. ఈ రెండు తండాలు నిజాం కాలం నాటి నుండే ఉన్నాయి. నాటి ప్రభుత్వం ఈ గిరిజనులకు ప్రభుత్వ భూమిని ఇవ్వగా 1954నుండే భూమిపై హక్కులు పొందటమే గాక పట్టాలు కూడా ఉన్నాయి . అసైన్డ్ భూమి అయిన్పటికి 1958లోపు పట్టాలు ఉంటే వాటిజోలికి పోవద్దని చట్టం ఉన్నప్పటికీ ప్రభుత్వంతో కొట్లాడి దక్కించుకోలేక పోయారు. అందుకు రాజకీయ అండ లేకపోవడం దీంతో పాటు బలమైన రాజజకీయ నాయకుడి భూమి ఇందులో లేకపోవడంతో నిసాహాయులుగానే మిగిలారు. రెవిన్యూశాఖ కూడా గిరిజనులపై కక్షగట్టింది. కొంత మేరకు భూమిని వదలకుండా పోరాడినప్పటికి ప్రభుత్వం ఈ బాధితులను 3నెలలు జైలు పాలు చేసింది. ప్రభుత్వం బలవంతగా 30ఎకరాలను స్వాదీనం చేసుకుని పూర్తిగా పోలీసు బారి బందో బస్తు నడుమ నిర్మాణం పూర్తిచేసింది. ఈ మెడికల్ కాలేజిని సియం చేతుల మీదుగా ప్రారంబిచడం కోసం ముందస్తుగా మంత్రులు ఎమ్మెల్యేలు ఈ మెడికల్ కాలేజిని ఆదివారం సందర్శిచారు. మంత్రులు వస్తున్నారనే విషయం తెలుసుకున్న భూములను కోల్పోయిన బాదితులు మరోసారి తమ గోడును చెప్పుకుని మరోచోట భూమిని గాని, లేదంటే నష్టపరిహారం ఇవ్వాలని కోరడం కోసం కలుద్దామని వస్తే మద్యలోనే అడ్డగించారు. పోలీసులకు తాము కేవలం విన్న వించు కోవడం కోసమేనని తాము ఎలాంటి నిరసనలు తెలపమని చెప్పినా వినలేదు చివరికి ఏదోవిదంగా మెడికల్ కాలేజి ప్రదాన ద్వారం వద్దకు చేరగా అక్కడ కూడా పోలీసులు అడ్డు తగిలారు.




తాము మంత్రి యర్రబెల్లి దయాకర్‌రావు, మంత్రి సత్యవతి రాథోడ్, యంపి కవిత, ఎమ్మెల్యే శంకర్‌నాయక్, జడ్‌పి చైర్మన్ అంగోత్ బిందుల మెడికల్ కాలేజిని చూసి బయటకు వస్తుండగా తమకు న్యాయం చెయ్యాలని అరవటంతో ఇది గమనించిన మంత్రి దయాకర్‌రావు తమవద్దకు వచ్చి ఏమిటి మీసమస్య అని అడగగా మెడికల్ కాజెజి నిర్మించిన భూములు మావేనని పట్టాలు ఉన్నవి. దరణిలో కూడా భూమి ఎక్కిందని ఆమేరకు భూమి పత్రాలను చూపించారు. దీంతో ఈ గిరిజనులకు ప్రత్యామ్నయంగా మరోచోట భూమిని చూపించకపోయారా అని చెప్పగా మరోమంత్రి మాత్రం వీళ్లకు ఈ భూమిపై ఏలాంటి హక్కులు లేవని చెప్పడంతో అక్కడి నుండి మంత్రులు ఇతరప్రజాప్రతినిదులు నూతనంగా నిర్మించిన కలెక్టర్ కార్యాలయాన్ని సందర్శించడానికి వెళ్లారు. అయితే మాకు ఈ భూమిపై హక్కులే లేవని చెబుతున్న ప్రభుత్వం మాకు పట్టాలు ఇచ్చిన భూమి ఎక్కడ ఉందో చూపించాలని కోరారు. బలహీనులం ఆపై గిరిజనులు ప్రభుత్వంతో పోరాడే శక్తిలేని తమను ఇబ్బందు పెట్టడం మీకు న్యాయమా ..అని గిరిజనులు ప్రశ్నించారు.

తాము పోయిన భూమి కావాలని అడగటం లేదు మరోచోట అంతే భూమిని చూపిస్తే కుటుంబాలను సాదుకుంటామని వేడుకున్నారు. గిరిజన ప్రజాప్రతినిదులే ఉన్నప్పటికి మాకు న్యాయం చెయ్యకపోవడం మమ్మలి బాదిస్తుందని ఆవేదన వ్యక్తంచేశారు.





# అసైన్డ్ భూములను పరిశీలించిన రెవిన్యూ అధికారులు






(మొదటి పేజీ తరువాయి..)

సర్వే నెంబర్ 215 ప్రభుత్వం భూమి అని ఈ భూమిని ఎవరు విక్రయించినా వారికి ఎలాంటి హక్కు లభించదని అంతేగాక చట్టపరమైన నియమనిబంధనల ప్రకారం వారు శిక్షార్హులు కాక తప్పదన్నారు. ఇక ముందు మొరం తరళింపు మరేదైన చట్టవ్యతిరేక చర్యలకు పాల్పడితే రెవిన్యూ భూ చట్టం ప్రకారం వారు బాధ్యులు కాక తప్పదన్నారు.

## జంతుశాస్త్ర విభాగంలో జాతీయ సదస్సు

**ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు14 ప్రభాతవార్త :**

కేయూ జంతుశాస్త్ర విభాగం, బయోకెమిస్ట్రీ విభాగం సంయుక్తంగా 2023, ఫిబ్రవరి 24, 25తేదీలలో నిర్వహించు రెండురోజుల జాతీయ సదస్సు "రీసెంట్ ఇన్నోవేషన్స్ ఇన్ హెల్త్ అండ్ లైఫ్‌సైన్స్ రీసెర్చ్ ఆర్ఐహెచ్ఎల్ఎస్ఆర్న2023"కు సంబంధించిన గోడ పత్రికను వీసీ ఆచార్య తాటికొండ రమేష్, సైన్స్ విభాగాల డీన్ ఆచార్య పి.మల్లారెడ్డితో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జంతుశాస్త్ర విభాగ అధిపతి డాక్టర్ మామిడాల ఇస్తారి, క్యాంపస్ కళాశాల వైస్‌ప్రిన్సిపాల్ డాక్టర్ వై.వెంకయ్య, డాక్టర్ ఈసం నారాయణ, బయోకెమిస్ట్రీ విభాగ ఒప్పంద అధ్యాపకులు డాక్టర్ మధుకర్, డాక్టర్ పి.శ్రీనివాస్ పాల్గొన్నారు.

## కేయూలో గ్రంథాలయ వారోత్సవాలు

**ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు14 ప్రభాతవార్త :**

విశ్వవిద్యాలయ కేంద్ర గ్రంథాలయంలో నేటినుంచి ఈనెల 21వరకు జరిగే గ్రంథాలయ వారోత్సవాలను సోమవారం విశ్వవిద్యాలయ కామర్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి.వరలక్ష్మీ ప్రారంభించారు. ఈసందర్భంగా ఆచార్య వరలక్ష్మీ మాట్లాడుతూ విద్యార్థులు గ్రంథాలయాన్ని సక్రమంగా వినియోగించుకోవాలని, కేవలం వారి పాఠ్యాంశాలే కాకుండా విజ్ఞానం, వినోదం, మానసిక వికాసం జనరల్‌నాలేడ్జక సంబంధించిన వాటిపై దృష్టిపెట్టాలన్నారు. అనంతరం ఆచార్య వరలక్ష్మీని శాలువ, బోకే, జ్ఞాపికతో సన్మానించారు. కార్యక్రమానికి మెంబర్ ఇన్‌చార్జి డాక్టర్ బి.రాధికరాణి, డాక్టర్ ఎస్.సుజాత, విద్యార్థులు పాల్గొన్నారు.

## సమాజ చైతన్యానికి పత్రికలు మీడియా కీలకభూమిక

**ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు14 ప్రభాతవార్త :**

సమాజ చైతన్యానికి పత్రికలు, మీడియా కీలకభూమికను పోషిస్తాయని కేయూ వీసీ ఆచార్య తాటికొండ రమేష్ అన్నారు. సోమవారం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో పౌరసంబంధాల విభాగం ఆధ్వర్యంలో రూపొందించిన పత్రికలు, మీడియారంగాలలో ప్రచురితమైన క్లిప్పింగ్స్ 2021-22వార్షిక నివేదికను ఉపకులపతి విడుదల చేశారు. ఈసందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయనమాట్లాడుతూ పత్రికలు, మీడియా రంగాలు సమాజానికి జవాబుదారితనంగా పనిచేస్తాయని, వాస్తవాలను ఎప్పటికప్పుడు సమాజానికి అందించడంలో పత్రికలు మీడియారంగం ముందుంటాయని ఆయన అన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుని పత్రికారంగాలు జాతీయ అంతర్జాతీయ వార్త కథనాలను అందించడంలో కీలకభూమిక పోషిస్తున్నట్లు ఆయన తెలిపారు. సమాజ వికాసానికి మీడియా వ్యవస్థ జాగరుకతతో వ్యవహరిస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య బన్న ఐలయ్య, కళాశాల పీఆర్‌వో డాక్టర్ రక్కిరెడ్డి ఆదిరెడ్డి, మాట్లాడారు. అన్నివిభాగాల అధిపతులు పాల్గొన్నారు.

## తరళిస్తున్న రేషన్ బియ్యం పట్టివేత

చెన్నారావుపేట, నవంబర్ 14, ప్రభాతవార్త



అక్రమంగా తరళిస్తున్న రేషన్ బియ్యాన్ని పట్టుకున్నట్లు ఎస్ఐ మహేందర్ పేర్కొన్నారు. మండలంలోని లింగగిరి అమీన్‌పేట గ్రామ సమీపంలో వాహనాల తనిఖీ చేపట్టడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా ఓ వాహనం అనుమానస్పదంగా కనిపించడంతో పరిశీలించడం జరిగిందన్నారు. ఇందులో ప్రభుత్వం నుంచి పంపిణి చేపడుతున్న 25 కి ్వంటాళ్ల రేషన్ బియ్యాన్ని పట్టుకోవడం జరిగిందన్నారు. అట్టి బియ్యం నెక్కొండ మండలం దీక్షకుంట్ల నుండి గూడూరు వైపుగా వెళుతుండగా పట్టుకున్నామన్నారు. ఇందుకు సంబందించిన వాహనాన్ని సీజ్ చేసి ఇందుకు బాద్యులైన సమ్మెట విజేందర్‌గౌడ్, కడారి సునిల్‌లపై దర్యాప్తు చేస్తున్నామన్నారు.

**దౌర్జన్యం చేసిన వారిపై కేసు నమోదు....**

కాగా మండలంలోని శంకరంతండా గ్రామంలో తనిఖీలకు వెళ్లిన విద్యుత్ అధికారులపై దురుసుగా ప్రవర్తించి విధులకు ఆటంకం కలిగించిన ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

## పలు ఫర్టిలైజర్ షాపుల్లో తనిఖీలు

చెన్నారావుపేట, నవంబర్ 14, ప్రభాతవార్త



మండల కేంద్రంలోని పలు ఫర్టిలైజర్ షాపులలో వ్యవసాయాధికారులు సోమవారం తనిఖీలు చేపట్టారు. ఈ మేరకు జిల్లా వ్యవసాయ కార్యాలయం సహాయ సంచాలకులు విజయచంద్ర చెన్నారావుపేటకు చేరుకొని స్థానికంగా ఉన్నటువంటి ఎరువులు, పురుగు మందుల షాపుల్లో ఆకస్మిక తనిఖి చేపట్టారు. రికార్డులు పరిశీలించి స్టాకు వివరాలు తెలుసుకున్నారు. అలాగే రోజువారి విక్రయాల బిల్‌బుక్స్, రిజిస్టర్లు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ షాపు నిర్వాహకులు స్టాకు వివరాలను బోర్డులపై ఉంచాలన్నారు. అంతేగాక కొనుగోలు చేసిన రైతులకు కచ్చితంగా బిల్లు బుక్కులు అందించాలన్నారు. ప్రభుత్వం నియమనిబంధనలు పాటించిన అధికారులపై తగిన చర్యలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

## వరి దాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

నడికూడ,ప్రభాతవార్త:

నడికూడ మండలం నార్లాపూర్ గ్రామంలో ఐకెపి ఆద్వర్యంలో వరిదాన్యం కొనుగోలు కేంద్ర ం ప్రారంభమయింది.ఎంపిపి మచ్చ అనసూర్య హాజరయి కేంద్రాన్ని ప్రారంబించారు.ఈ కార్యక్రమానికి స్థానిక సర్పంచ్ శనిగరపు,నీలా ఏఓ సుచరిత,ఎపిఎమ్ రమాదేవి,రైతు సమన్వయ సమితి జిల్లా కోఆర్డినేటర్ బొల్లె భిక్షపతి,ఏ ఎమ్‌సి వైస్ చైర్మన్ నందికొండ జైపాల్‌రెడ్డి,తెరాస మండల అద్యక్షుడు దుర్శెట్టి చంద్రమౌళి మరియు మండల నాయకులు,గ్రామ నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులు దళారుల మాటలు నమ్మి మోసపోవద్దు

దంతాలపల్లి, నవంబర్ 14, ప్రభాతవార్త



రైతు పండించిన ప్రతి వరి ధాన్యాన్ని ప్రభుత్వం సహకార సంఘాల ద్వారా కొనుగోలు చేస్తుందని మధ్యదళారుల మాటలు నమ్మి రైతులు మోసపోవద్దని జిల్లా ప్రజా పరిషత్ వైస్ చైర్మన్ నూకల వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని, మండలంలోని పెద్ద ముప్పారం గ్రామాలలో సహకార సంఘం కోఆపరేటివ్ బ్యాంకు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ సంపెట రాములు, రైతు సమితి జిల్లా కోఆర్డినేటర్ నాయిని శ్రీనివాస్ రెడ్డి, సొసైటీ సభ్యులు, ఎంపీటీసి నెమ్మది యాకయ్య, టీఆర్ఎస్ నాయకులు కిషోర్, సోమేశ్వర్, పాల్గొన్నారు.

# కార్మిక సంక్షేమం పేరుతో ఘరానామోసం

### లబోదిబోమంటున్న బాదితులు చర్యలు తీసుకోవాలంటూ పోలీసులకు ఫిర్యాదు

చెన్నారావుపేట, నవంబర్ 14, ప్రభాతవార్త

కార్మిక సంక్షేమం పేరుతో కొంత మంది వ్యక్తులు పెద్ద మొత్తంలో డబ్బులు వసూలు చేసి ఘరానా మోసం చేసిన ఘటన మండలంలో ఆలస్యంగా వెలుగు చూస్తుంది. పలువురి బాదితుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. కార్మిక సంక్షేమ బోర్డు ద్వారా గుర్తింపు ఇస్తామని దీని ద్వారా భవిష్యత్‌లో తగిన ప్రజయోజనాలు కలుగుతాయని చెప్పిన సదరు వ్యక్తులు తమను నిండా మోసం చేశారని పలువురు పేర్కొన్నారు. భవన నిర్మాణ, ఇతర నిర్మాణ కార్మికులు మండలంలోని పలు గ్రామాల్లో ఒక్కో కార్డుకు రూపాయలు 110 చెల్లించాల్సి ఉండగా ఇందుకు అదనంగా రూ.350లు తీసుకున్నారన్నారు. సమీప ఖానాపురం మండలానికి చెందిన కందికట్ల వీరేషం అనే వ్యక్తి ద్వారా సుమారు 300 మంది గుర్తింపు కార్డులు



పొందారన్నారు. ఈ మేరకు గురిజాల గ్రామానికి చెందిన డ్యాక శ్రీనివాస్, చెన్నారావుపేటకు చెందిన బిక్షపతి, ఎదురబోయిన రేణుకలు సోమవారం తమ గోడును వెల్లబోసుకున్నారు. మండల సుభద్ర తన కూతురి వివాహంతో పాటు ప్రసవం కోసం రూపాయలు 15వేలు చెల్లించిందన్నారు. అలాగే డ్యాక శ్రీనివాస్ రూపాయలు మూడు వేలు చెల్లించగా శ్రీనివాస్ అక్క ప్రమీళ మరణిస్తే లక్ష 30వేలు వస్తాయని మాయమాటలు చెప్పారన్నారు. ఇందుకోసం రూపాయలు 20 వేలు ఖర్చు అవుతుందంటే తాము ఇచ్చామన్నారు. దీంతో పాటే బిక్షపతి కూతురి వివాహానికి రూపాయలు 3వేలు చెల్లించామన్నారు. ఇవి చెల్లించి సుమారు మూడు సంవత్సరాలు కావస్తున్నా నేటికి ఎలాంటి ప్రయోజనం లభించలేదన్నారు.

**చర్యలు తీసుకోవాలంటూ పోలీసులకు ఫిర్యాదు...**

ఇదే విషయంపైనే సదరు వ్యక్తి వీరేషంతో ఎన్ని సార్లు సంప్రదించిన ఎలాంటి స్పందన లభించలేదన్నారు. రెక్కాడితే కాని డొక్కాడని పేద కుటుంబాలు ప్రయోజనం కలుగుతుందని లేబర్ కార్డులు తీసుకుంటే నిండా మోసం చేశారని వాపోయారు. దీనిపై పోలీసులు విచారణ చేపట్టి తమకు న్యాయం చేయాలంటూ స్థానిక పోలీస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఇవే కాకుండా లేబర్ కార్డుల మోసాలు మండలంలో మరెన్నో ఉన్నాయంటున్నారు. దీనిపై పోలీసులు సమగ్ర విచారణ చేయాలని వారు వేడుకున్నారు.

## విద్యుత్ షార్టు సర్కిట్‌తో ఫర్నిచర్ దగ్ధం

నర్సింహులపేట, నవంబర్ 14,ప్రభాతవార్త



మండలంలోని వ స్రాం తండాకు చెందిన ఎంపిటీసి రాధసీతారం ఇంట్లో సోమవారం ఉదయ ం విద్యుత్ షార్టు సరి ్కట్ కావడంతో ప్రమాధవశాత్తు ఫర్నిచర్ దగ్దమై సుమారు రూ.2లక్షల మేరకు నష్టం వాటిల్లినట్లు బాదితులు తెలిపారు.

## రసమయిపై దాడి పిరికి పందల చర్య

### దాడిని ఖండించిన ములుగు సాంస్కృతిక సారథులు

ములుగు, నవంబర్ 14, ప్రభాతవార్త :

అట్టడుగు వర్గాల నుండి వచ్చి తెలంగాణ రాష్ట్రోద్యమంలో తన ఆటా పాటలతో ప్రజలను చైతన్య పరిచి, రాష్ట్రంలో 580 మంది కళాకారుల కుటంబాలకు బతుకుదెరువు చూపిన సేవాహృదయుడు మానకొండూరు ఎమ్మెల్యే డా. రసమయి బాలకిషన్ పై కొంత మంది మాటువేసి దాడి చేయడం పిరికి పందల చర్యని, దీనిని ఖండిస్తున్నట్లు ములుగు జిల్లా సాంస్కృతిక సారథులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అధికారులు ఆదివారం రోజు ఉండరని భావించి డబుల్ రోడ్లు సాంక్షన్ కోసం ధర్నా అని కట్టుకథ అల్లి దాడి చేసిన రౌడీలను వెంటనే శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సారధి కళాకారులు రాగుల శంకర్, గోల్కొండ బుచ్చన్న, మార్త రవి, దారా దేవేందర్, డప్పు రమేష్, రేలా విజయ్, అడ్డూరి శ్రీనివాస్, ఓరుగంటి మధు, ఈర్ల సాగర్, కామెర దీపక్, అమ్మపాట తిరుపతి, గోల్కొండ నరేష్, బోడ కిషన్, కనకం రాజేందర్, జానకీ, హరిత, జ్యోత్స్న, శ్రీలత, రోజా, శాలిని, శోభ తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

దుగ్గొండి, నవంబర్ 14, ప్రభాతవార్త



సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని రూరల్ సిఐ సూర్యప్రకాష్ అన్నారు. మండలంలోని మల్లంపల్లి కస్తూర్భా బాలికల గురుకుల పాఠశాలలో అంతర్జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా దుగ్గొండి పోలీసుల ఆధ్వర్యంలో చట్టాలపై అవగాహన సదస్సు సోమవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు సైబర్ నేరాలపై తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. విద్యార్థులు సమాజంలో మంచి గుర్తింపు వచ్చే విధంగా నిరంతరం పాటుపడాలన్నారు. తల్లిదండ్రులకు మంచి పేరు వచ్చే విధంగా శ్రమించాలన్నారు. ప్రతి విద్యార్థి చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. విద్యార్థులు కష్టపడి ఇష్టంతో చదివితే ఉత్తమ ఫలితాలు వస్తాయన్నారు. క్రమశిక్షణతో చదివితే అనుకున్న గమ్యం నెరవేరుతుందన్నారు. అపరిచితులు ఫోన్ చేస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. టెక్నాలజిని ప్రతి విద్యార్థి సద్వినియోగం చేసుకుంటూ సన్మార్గంలో నడవాలన్నారు. విద్యార్థులపై తల్లిదండ్రులు పెట్టుకున్న ఆశలను అడియాశలు చేయకుండా సమాజంలో మంచి పేరు వచ్చే విధంగా చేయాలన్నారు.ఎస్ఐ నవీన్‌కుమార్, ప్రధానోపాధ్యాయులు మంజుల, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మారు వ్యాపారం ముసుగులో దొంగతనాలు

### ఈస్టు జోన్ డిసిపి.వెంకటలక్ష్మి

వరంగల్ నవంబర్14ప్రభాతవార్త:



దుప్పట్ల మారు వ్యాపారం చేస్తు దొంగ తనాలకు పాల్పడుతున్న నలుగురు ముఠా నుండి ఇద్దరిని గీసుకొండ సీఐ ఆర్. వెంకటేశ్వర్లు ఆధ్వ ర్యంలలో అదుపులోకి తీసుకు న్నారు. నింది తుల నుండి 2.40.000 రూపాయలు స్వాధీనం పరుచుకున్నారు. ఈ అరెస్టుకు సంబంధించిన పోలీస్ కమీషనరేట్ ఈస్ట్ జోన్ డిసిపి వెంకటట్క్ష్మి వివరాలు వెల్లడిస్తూ నిందితులు దుప్పట్ల వ్యాపారం చేస్తూ ఉత్తర ప్రదేశ్ రాష్ట్రానికి చెందిన వ్యాపారి ఇంట్లో నలుగురు దొంగల ముఠా సభ్యులు చోరికి పాల్పడ్డారు. వీరులో ఇద్దరిని అరెస్టు చేయగా మరో ఇద్దరు నిందితులు పరారిలో ఉన్నారు. నిందితులు పేరుకు మాత్రం దుప్పట్ల వ్యాపారం చేస్తున్నట్లు గ్రాంమాల్లో లేదా కాలానీల్లో అనుమాన పరిస్థితుల్లో అపరిచిత వ్యక్తులు కనిపిస్తే వందకు కాల్ చుయాలని విజ్ఞాప్తి చేశారు.నిందుతుని పట్టుకోవడంలో ప్రతిభ కనబంరించిన మాముసూర్ ఏసీసీ.నరేష్ కుమార్, సీఐ వెంకటేశ్వర్ల ని డీసీబీ అబినంధించారు.

# పరకాల వార్త

## స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



*పరకాల, నవంబర్ 14, ప్రభాతవార్త*

వారంతా చిన్ననాటి స్నేహితులు కలిసిమెలిసి ఆటలు ఆడుకుంటూ చదువుకున్నారు. పెరిగి పెద్దయి ఎవరికి వారు జీవితాలలో స్థిరపడ్డారు. ఇంతలో తమతో చదివిన చిన్ననాటి మిత్రుడు మృతి చెందారన్న విషయం తెలుసుకొని చలించిపోయారు. ఎలాగైనా స్నేహితుడి కుటుంబానికి అండగా నిలువాలని సంకల్పించుకొని బృందంగా ఏర్పడి చేయి చేయి కలిపి చేతనైనంత సాయాన్ని చేయాలని నిర్ణయించారు. ఈ మేరకు నగదును సేకరించిన మొత్తాన్ని మిత్రుడి భార్యకు అందజేశారు. వివరాల్లోకి వెళితే పరకాల పట్టణానికి చెందిన పైండ రాజేష్ గత పది రోజుల క్రితం అనారోగ్యంతో మృతిచెందాడు. పట్టణంలోని సిఎస్ఐ పాఠశాలలో ఒకటో తరగతి నుండి పదో తరగతి వరకు చదవుకున్నాడు. ఈ బ్యాచ్‌కు చెందిన బాల్యమిత్రులంతా కలిసి మృతుని కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక పరిస్థితి తెలుసుకున్నారు. ఆ కుటుంబానికి సాయం చేయాలనే సంకల్పంతో రూ.47వేలను సేకరించారు. నగదును సోమవారం రాజేష్భఆర్య కవితకు అందజేశారు. తోటి మిత్రులను కోల్పోవడం చాలా బాదాకరమని మిత్రుని కుటుంబ సభ్యులకు ఎప్పుడు ఏ అవసరం వచ్చినా మేము అండగా ఉంటామని పూర్వ విద్యార్థులు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



*పరకాల, నవంబర్ 14, ప్రభాతవార్త*

పట్టణ వాసులు చెత్తను ఎక్కడ పడితే అక్కడ పడేయకుండా డస్ట్ బిన్‌లోనే వేయాలని పరకాల మున్సిపల్ కమీషనర్ శేషాంజన్‌స్వామి సూచించారు. పారిశుద్ధ్య నిర్వాహణలో భాగంగా సోమవారం ఉదయం 17వ వార్డు కౌన్సిలర్ పాలకుర్తి గోపితో కలిసి ఆయన వార్డు పరిధిలోని పలు ప్రాంతాలల్లో రహదారులను, మురికి కాల్వలను, మిషన్‌భగీరథ త్రాగునీటి సరఫరాను పర్యవేక్షించారు. రహదారులకు ఇరువైపుల ఉన్న మట్టి, పిచ్చిమొక్కలను తొలగించారు. ఇండ్లలో నుంచి వచ్చే చెత్తను సైతం చెత్తవాహనాల్లోనే వేయాలన్నారు. మురుగు నీరు నిల్వ ఉండే ప్రదేశాల్లో ఈగలు, దోమలు వృద్ధి చెందకుండా బ్లీచింగ్ ఫౌడర్ చల్లాని యాంటి లార్వా మందును పిచికారి చేయాలని తప్పనిసరిగా ఫాగింగ్ చేయాలని మున్సిపల్ సిబ్బందికి సూచించారు. వార్డు ప్రజలు రోడ్డపై చెత్త వేయవద్దని ప్రతి రోజు ఇంటి ముందుకు వచ్చే మున్సిపల్ ట్రాలిలో వేయాలని సూచించారు. అనంతరం వార్డులోని, రోడ్లు, మురికి కాల్వల్లో చెత్త చెదారం లేకుండా ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచాలని సిబ్బందికి సూచించారు. వార్డుల్లోని ప్రతి ఇంటికి వెళ్లి, మిషన్‌భగీరథ, నీటి సరఫరాను కమీషనర్, కౌన్సిలర్ పరిశీలించారు. నీటి సరఫరా సక్రమంగా సరఫరా అవుతుందా లేదా అని ఇంటి యజమానిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మాందాడి మృతి పార్టీకి తీరని లోటు: బిక్షపతి

*పరకాల, నవంబర్ 14, ప్రభాతవార్త*

బాజాపా సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే మాందాడి సత్యనారాయణరావు మృతి బిజెపి పార్టీకి తీరని లోటని పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి అన్నారు. సోమవారం ఆయన నివాసంలో భౌతిక కాయాన్ని సందర్శించి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా బిక్షపతి మాట్లాడుతూ సత్యనారాయణ మృతితో పార్టీ భలమైన నేతను కోల్పోయిందని పేర్కొన్నారు. పార్టీ కోసం ఎంతో సేవ చేశారని కొనియాడారు. ఆయన ఇక లేరనే వార్తను బిజెపి జీర్ణించుకోలేదని ఉమ్మడి జిల్లాలో బిజెపి ఎదుగుదలకు ఆయన ఎంతగానో శ్రమించారని అన్నారు. బిజెపిలో



కార్యకర్తగా రాజకీయ ప్రస్థానం ప్రారంభించి అంచెలంచెలుగా ఎదుగారని, ఉమ్మడి ఆంధ్రప్రదేష్‌లో పార్టీ ఉపాధ్యక్షుడిగా పనిచేశారన్నారు. బిజెపి భలోపేతానికి ఎంతగానో కృషి చేసి 2004లె ఎమ్మెల్యేగా గెలిచారని పేర్కొన్నారు. రాజకీయ నేతగానే కాకుండా గాయకుడు కవిగా గుర్తింపు పొందాడన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో కీలక పాత్రపోషించి తెలంగాణకు జరిగిన అన్యాయాన్ని సామాన్య ప్రజలకు అర్థమయ్యేలా పాటలు రాసి అసెంబ్లీ వేదికగా పాడారన్నారు. సత్యనారాయణ కుటుంబ సభ్యులకు, పార్టీకి తీరని లోటన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించాలని కోరుకుంటున్నట్లు బిక్షపతి తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు వీసం రమణారెడ్డి, కౌన్సిలర్లు జయంత్‌లాల్, బెజ్జంకి పూర్ణచారి, పరకాల పట్టణ ఉపాధ్యక్షులు సంగ పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

# శారద విద్యాలయంలో బాలల దినోత్సవ వేడుకలు

*పరకాల, నవంబర్ 14, ప్రభాతవార్త*

పరకాల పట్టణంలోని శారద విద్యాలయంలో చాచా నెహ్రూ జయంతి సందర్భంగా బాలల దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపాల చైర్మన్ మార్క సత్యనారాయణగౌడ్ నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులని ప్రతి విద్యార్థి నెహ్రూ లాంటి నాయకులను ఆదర్శంగా తీసుకొని ఉన్నత శిఖరాలను అవరోహించాలన్నారు. చాచాకు పిల్లలు అన్నా గులాబీలు అన్నా మహా మక్కువ అని ఆయన పుట్టిన రోజును బాలల దినోత్సవంగా జరుపుకుంటారని విద్యార్థులకు తెలిపారు. ఈ పాఠశాలలో నిర్వహించిన



సంస్కృతిక, స్వయం పరిపాలన దినోత్సవ కార్యక్రమాల్లో గెలుపొందిన విద్యార్థులకు ఆయన బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయుల వేశాదారణ పలువురిని ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ గండ్ర రమాదేవి, ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

14వ వార్డులో....

బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం పట్టణంలోని 14వ వార్డు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో బాలల దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా 14వ వార్డు కౌన్సిలర్ మార్క ఉమాదేవి రఘుపతిగౌడ్ నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. అనంతరం కౌన్సిలర్ మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులని తరగతి గదిలో దేశ భవిష్యత్ ఉందని విద్యార్థులు ఒక లక్ష్యాన్ని ఎంచుకొని ముందుకు వెళ్లాలని తల్లిదండ్రులకు పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులను కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ రాజయ్య, ఉపాధ్యాయులు లావణ్య రజిత, పాఠశాల సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆలయాలకు కార్తీక శోభ -కిలకిటలాడిన శైవక్షేత్రాలు

*పరకాల, నవంబర్ 14, ప్రభాతవార్త*

కార్తీకమాసం సోమవారం కావడంతో పరకాల డివిజన్ వ్యాప్తంగా పరకాల డివిజన్ వ్యాప్తంగా శివాలయాన్ని భక్త జన సందోహంతో కిటకిటలాడాయి. ఎంతో పవిత్రమైన కార్తీక మాసపు మూడో సోమవారం కావడంతో భక్తులు శివాలయాలను దర్శించుకొని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ఆలయాల్లో కార్తిక దీపాలు వెలిగించారు. పట్టణంలోని భవాణి కుంకుమేశ్వరస్వామి ఆలయం శివాలయంతో పాటు గుడిమిట్టలోని శ్రీరాజరాజేశ్వర ఆలయం కార్తీక సోమవారం ప్రత్యేక పూజలు జరిగాయి. ఉదయం నుంచే ఆలయాల్లో భక్తుల తాకిడి మొదలైంది. పరమేశ్వరునికి నిర్వహించే అభిషేకాలు చూసేందుకు భక్తులు భారులు తీరారు. కుంకుమేశ్వర స్వామి దేవాలయంలో పవిత్రమైన





కార్తీక మాసంను పురస్కరించుకొని ప్రతి రోజు ఉదయం నుండి మధ్యాహ్నం వరకు స్వామివారికి అభిషేకం, అష్టోత్తర హారతి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు ఆలయ చైర్మన్ గందె వెంకటేశ్వర్లు ప్రధాన అర్చకులు కోమాళ్లపల్లి నాగభూషణ శర్మ తెలిపారు. కార్తీక మాసపు మూడో శనివారం సందర్భంగా భక్తులు స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయ ప్రధాన అర్చకులు నాగభూషణ శర్మ మాట్లాడుతూ అతి పురాతనమైన మహిమాన్వితమైన భవాణి కుంకుమేశ్వరస్వామి ఆలయ దర్శణంతో భక్తకోటికి సర్వం శుభం కలుగుతుందని మహాశివుని ఆశిస్సులు పొందవచ్చన్నారు. ప్రత్యేక అభిషేకాల అనంతరం స్వామివారిని పూలమాలలో ఆలంకరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ సహాయ అర్చకులు సంపత్‌కుమార్ శర్మ, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత

*పరకాల, నవంబర్ 14, ప్రభాతవార్త*

ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన కుటుంబానికి కేఆర్ఎస్, జియోది ఐటి కంపెనీల అధినేత కొక్కిరాల రాకేష్‌రావు ఆర్థిక సహాయం అందజేశారు. పట్టణంలోని సగరవీధిలో నిరుపేద కుటుంబానికి చెందిన నటరాజ్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. మృతిచెందిన విషయం తెలుసుకున్న రాకేష్‌రావు సోమవారం కుటుంబ సభ్యులకు రూ.10వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. రాకేష్‌రావు మాట్లాడుతూ కేఆర్ఆర్ ఫౌండేషన్ వృద్దులకు సహాయం చెందడంలో, సామాజిక అవగాహన కల్పించడంలో నిరంతరం అనాథలకు, వృద్దులకు, పేదలకు సహాయ సహకారాలు అందజేస్తామన్నారు. పేదలకు ఆసరాగా కేఆర్ఆర్ ఫౌండేషన్ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కేఆర్ఆర్ ఫౌండేషన్ సభ్యులు



పుల్లూరి తిరుపతిరావు, ఇంగిలి వీరేష్‌రావు, రాకేష్, మదూకర్ పాల్గొన్నారు.

# సినీ హీరో అల్లు అర్జున్ అసోసియేషన్ ఎన్నిక

*రాయపర్తి, నవంబర్ 14, ప్రభాతవార్త*

సినీ నటుడు అల్లు అర్జున్ ఆర్మీ అసోసియేషన్ మండల కమిటీని సోమవారం అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు గౌస్, రవి ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా కాట్రపల్లి గ్రామానికి చెందిన మహమ్మద్ రఫిని ఎంపిక చేశారు. ఈ సందర్భంగా రఫి మాట్లాడుతూ అల్లు అర్జున్ ఆర్మీ అసోసియేషన్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు చేయడం జరుగుతుందని తెలిపారు. అభిమానులు అంటే సినిమాలు చూడడమే కాదు సేవా పరమావధిగా చేసి చూపిస్తామని అన్నారు. ఎన్నికకు సహకరించిన జిల్లా, మండల అల్లు అభిమానులకు కృతజ్ఞతలు తెలిపారు.



## ఒకరి కోసం అందరం- అందరి కోసం ఒక్కరు అనే గొప్ప సహకారం స్ఫూర్తికి మనం కట్టుబడి ఉండాలి

**- చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్**

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:



సహకార సంస్థలు దండుగా అనే పరిస్థితి నుండి... పండుగ అనే స్థితికి తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ముఖ్యమంత్రి కేసిఆర్ నాయకత్వంలో తీర్చిదిద్దడం జరిగిందని ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. 69వ అఖిల భారత సహకార వారోత్సవాలను పురస్కరించుకొని కల్పలత సూపర్‌బజార్ ఆధ్వర్యంలో ఏర్పాటు వారోత్సవాల ప్రారంభ కార్యక్రమానికి ఆయన ఒక సహకార సంస్థ భలోపేతం కోసం విశేష కృషి చేసిన బాద్యునిగా



హాజరై సహకార సంఘం జెండా ఆవిష్కరణ కార్యక్రమం చేసి అనంతరం సూపర్ బజార్ ఆవరణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారోత్సవాలను ఉద్దేశించి ప్రసంగించారు. ఉమ్మడి రాష్ట్రంలో సహకార సంస్థలను నిస్సహాయ స్థితిలోకి నెట్టేసిన ఆనాటి ప్రభుత్వాలతో అవిశ్రమ పోరాటం చేయడం జరిగిందన్నారు. నేడు నగరంలో అనేక వర్కర్స్, ఆటో, రిటైర్డ్, వాకర్స్, మహిళా, పొదుపు సంఘాలను సహకార సంస్థలుగా నమోదు చేసుకునేందుకు వారికి అవగాహన కల్పించడం జరిగిందన్నారు. నేడు ఆ సంఘాలు మంచి లాభాల బాటలో నడుస్తూ ఆర్థిక పురోగాభివృద్ధిని సాధిస్తున్న విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. రాభోయే రోజుల్లో వినూతన్నమైన విధానంతో అనేక మందికి లాభం చేకూర్చే విధంగా సహకార సంఘాన్ని తీర్చుదిద్దుతామన్నారు. అనంతరం వామనదారులకు లక్కీడ్రా కూపన్లను అందించారు. ఈ కార్యక్రమంలో కల్పలత సూపర్‌బజార్ చైర్మన్, వర్ధమాన్ జనార్ధన్, మేనేజింగ్ డైరెక్టర్ జగన్మోహన్‌రావు, వైస్ చైర్మన్ ఎండి, షఫీ, సహకార సంస్థ కళాశాల ప్రిన్సిపాల్ యాకుబ్‌నాయక్, డైరెక్టర్లు ప్రభాకర్‌రెడ్డి, దానం స్వర్ణలత, పలు సహకార సభ్యులు తదితరులు

## మాజీ ఎమ్మెల్యే పార్థివదేహానికి శ్రద్ధాంజలి ఘటించిన మంత్రి

ప్రభాతవార్త ప్రతినిధి-హన్మకొండ

మాజీ ఎమ్మెల్యే పార్థివదేహానికి మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు శ్రద్ధాంజలి ఘటించారు.హనుమకొండలోని ఆయన స్వగృహంలో మాజీ





ఎమ్మెల్యే,దివంగత మందాటి సత్యనారాయణ రెడ్డి పార్థీవదేహం వద్ద రాష్ట్ర పంచాయతీరాజ్,గ్రామీణాభివృద్ధి,గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పుష్పగుచ్చం ఉంచి, శ్రద్ధాంజలి ఘటించారు.మందాటి కుటుంబ సభ్యులను మంత్రి పరామర్శించి వారిని ఓదార్చారు. ఆయనతో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఆయన మరణం వరంగ్ జిల్లా ప్రజలకు తీరని లోటన్నారు. వారు ప్రజల పక్షాన నిలబడి అనేక పోరాటాలు చేశారన్నారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తున్నామన్నారు.

## 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవ వేడుకలు

ప్రభాతవార్త ప్రతినిధి-హన్మకొండ

55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను పురష్కరించుకుని జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రారంభోత్సవ వేడుకకు ముఖ్య అథితిగా హాజరై కార్యక్రమాన్ని చీఫ్ విప్ శ్రీ దాస్యం జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ నేటి సమాజంలో గ్రంథాలయాలు అత్యంత ముఖ్యమైన పాత్రను పోషించాల్సిన అవశ్యకల ఉందన్నారు.చేతి వేళ్ళపై ప్రపంచాన్ని చూపి ంచే నేటి సాంకేతిక యుగాన్ని సృష్టించడంలో పుస్తకాలే ముఖ్య పిత్ర పోషించాయన్నారు.ఈ సందర్భంగా ఆయన పిల్లల తల్లిదండ్రులకు ఒక అప్పిల్ చేశారు.భావితరాలకు భవిష్యత్ కోసం సాంకేతిక పరిజా ్ఞనాన్ని చేతికందించడంతో పాటు పుస్తకాలను సైతం అందించాలని కోరారు.ఈ వారోత్సవాల సందర్భంగా పుస్తక పఠనం పట్ల రెట్టింపు ఆసక్తిని పెంచే విధంగా కార్యక్రమాలను రూపొందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు అజీజ్ ఖాన్, నగర మేయర్ గుండు సుధారాణి, కూడా చైర్మన్ సుందర్ రాజ్, గ్రంథాలయ కార్యదర్శి పద్మజ,




గ్రంథాలయ డైరెక్టర్ మధు, కార్పొరేటర్లు ఏనుగుల మానస రాంప్రసాద్, బోయినపల్లి రంజిత్ రావు, పాఠశాల విద్యార్థులు, గ్రంథాలయ పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

## మోషన్ టాలెంట్ సెర్చ్ ఎగ్జామ్ బ్రోచర్ విడుదల

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:

.పట్టణంలోని నయింనగర్ మోషన్ ఐఐటి, నీట్ ఇనిస్టూట్యూట్ వద్ద ఈ నెల 27వ తేదిన జరుగు మోషన్ టాలెంట్ సర్చ్ ఎగ్జామ్ బోచర్‌ను మోషన్ ఐఐటి, నీట్ ఇన్స్టిట్యూట్ మన్మకొండ బ్రాంచ్ మేనేజర్ వడ్లకొండ వేణుగోపాల్‌గౌడ్ విడుదల చేశారు. ఈ సందర్భంగా వేణుగోపాల్‌గౌడ్ మాట్లాడుతూ కొన్ని వేల ఐఐటి, మెడికల్ సీట్లు సాధించి దేశంలోనే అగ్రగామి సంస్థ అయిన మోషన్ ఐఐటి, నీట్ ఇన్స్టిట్యూట్ బ్రాంచ్ త్వరలో హనుమకొండలో ప్రారంభించినట్లు తెలిపారు. ఐఐటి, మెడికల్ కోచింగ్‌లో నిశ్చాతులైన 10 సంవత్సరాలపైన అనుభవం ఉన్న అధ్యాపకులు రాజస్థాన్, కోటా నుండి ఇక్కడ బోదిస్తారన్నారు. ఈ సంవత్సరం 10వ తరగతి చదువుచున్న ఐఐటి, నీట్ కోర్సులో చేరే విద్యార్థుల కోసం రాజస్థాన్ కోటాకు చెందిన మోషన్ ఐఐటి నీట్ ఇస్టిట్యూట్ వారు నవంబర్ 27వ తేదిన హన్మకొండ హంటర్ రోడ్‌లోని మాస్టర్జీ డిగ్రీ అండ్ పీజీ కాలేజ్‌లో ఉదయం 11 నుండి 12 వరకు మోషన్ టాలెంట్ సెర్చ్ ఎగ్జామ్ ఆఫ్‌లైన్‌లో నిర్వహిస్తున్నారని అన్నారు. దేశవ్యాప్తంగా ఈ టాలెంట్ టెస్ట్ లో మెరిట్ సాధించిన 500 విద్యార్థులకు ఉచిత కోచింగ్ 75 కోట్ల రూపాయల విలువ గల స్కాలర్షిప్, 50లక్షల రూపాయలు క్యాష్ ప్రైజ్, మోషన్ సెంటర్ ఆఫీస్, రాజస్థాన్ కోటా నుండి ప్రకటించడం జరిగిందన్నారు. ఈ నెల 25వ తేది లోపు వారి వివరాలు 9703000850/51/52/53/54 కానీ లేదా మోషన్ ఐఐటి, నీట్ ఇన్స్టిట్యూట్ హెడ్ ఆఫీస్ రాంనగర్ హన్మకొండ అడ్రస్‌లో నేరుగా నమోదు చేసుకోగలరని కోరారు.






## కస్తూర్బా పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవం

భీమదేవరపల్లి, నవంబర్ 14, ప్రభాతవార్త



కస్తూర్బా గాంధీ పాఠశాలలో బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు .సోమవారం కస్తూర్బా పాఠశాల స్పెషల్ ఆఫీసర్ జ్యోతి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఎల్కతుర్తి సీఐ శ్రీనివాస్ దంపతులు ముఖ్య అతిథిగా హాజరై జవహార్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి అనంతరం ఆట వస్తువులైన క్యారం బోర్డు, చెస్, షటిల్ బ్యాట్స్ ఫ్లయింగ్ రింగ్స్ తదితర ఆట వస్తువులు కస్తూర్బా విద్యార్థులకు బాలల దినోత్సవ సందర్భంగా అందజేశారు. అనంతరం సైబర్ నేరగాళ్ళ మోసాలపై అవగాహణ 100 డయల్ వినియోగం, షీటీం తిదితర అంశాలపై విద్యార్థులకు సీఐ అవగాహణ కల్పించారు. ఈ కార్యక్రమంలో కస్తూర్బా పాఠశాల అధ్యాపకురాళ్లు ముల్కనూర్ ఏఎస్సై చారి కానిస్టేబుల్ వెంకన్న పండరినాథ్, విద్యార్థినిలు పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నెహ్రూ జయంతి వేడుకలు

భీమదేవరపల్లి, నవంబర్ 14, ప్రభాతవార్త



మండల పరిధిలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి జవహార్ లాల్ నెహ్రూ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. గట్ల నర్సింగాపూర్ పాఠశాలలో బుల్కనూర్ జిల్లా ప్రజా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో ఎస్ఆర్‌కే ప్రైవేట్ పాఠశాలలో విద్యార్థులు బాలల దినోత్సవ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు ఆటాపాటలతో అలరించారు. పాఠశాలలో ఉపాధ్యాయులు విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా అంబేద్కర్ సంఘ ఉపాధ్యక్షులుగా అంబాల నియామకం

హన్మకొండ జిల్లా అంబేద్కర్ సంఘం ఉపాధ్యక్షులుగా అంబాల కుమారస్వామి నియమితులయ్యారు. సొమవారం తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నర్సయ్య రాష్ట్ర ఉపాధ్యక్షులు చెప్యాల ప్రకాష్ సంయుక్తంగా నియామక పత్రం కుమార్‌స్వామికి అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆలోచన విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడివరంగల్ జిల్లా ఇంచార్జ్ తూముల సదానందం తాళ్లపల్లి అశోక్ మాడుగుల జైపాల్ మంద రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన జడ్పీ చైర్మన్

భీమదేవరపల్లి, నవంబర్ 14, ప్రభాతవార్త

మేజర్ పంచాయితీ ముల్కనూర్‌లో మృతుల కుటుంబాలని జడ్పీ చైర్మన్ సుధీర్ పరామర్శించారు. సొమవారం ముల్కనూర్ జడ్పీ చైర్మన్ సుధీర్ జడ్పీటీసీ రవి ఇటీవల మృతి చెందిన మంగ ఐలయ్య ముప్పిడి రాములు అనారోగ్యంతో మృతి చెందడంతో మృతుల కుటుంబాల కుటుంబ సభ్యులను ఓదార్చి మనోధైర్యంగా ఉండాలని సానుభూతితో పరామర్శించారు.






# దేశ ప్రధాని అడుగుజాడలో కార్యకర్తలు నడవాలి

*నర్సంపేట, నవంబర్ 14, ప్రభాతవార్త*

దేశ ప్రధాని ఒక్కరోజు సెలవు లేకుండా దేశం కోసం శ్రామిస్తున్నాడు. వారి అడుగుజాడలో కార్యకర్తలు నడవాలని బీజేపీ నాయకులు మాజీ శాసన సభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. భారతీయ జనతా పార్టీ నర్సంపేట మండల కమిటీ మీటింగ్ పట్టణ అధ్యక్షులు బాల్నే జగన్ అధ్యక్షతన నిర్వహించడ ం జరిగింది. ఈ కార్యక్రమంలో రేవూరి కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడడం జరిగింది. డబుల్ ఇంజన్ సర్కార్ కోసం అందరూ కష్టపడాలి, దేశ ప్రధాని ఒక్కరోజు సెలవు లేకుండా దేశం కోసం శ్రామిస్తున్నాడు. వారి అడుగుజాడలో కార్యకర్తలు నడవాలని అన్నారు. టిఆర్ఎస్ ముఖ్యమంత్రి ఫామ్ హౌస్ తప్ప బయటికి రాడు ఉప ఎన్నికలు వస్తే బయటికి వస్తడు అలాంటి సీఎంను ప్రజలు చిదరించుకుంటున్నారు. కేంద్ర ప్రభుత్వం నిధులతో ప్రభుత్వం నడుస్తుంది. ప్రతీ పథకంలో కేంద్ర వాటా ఉందిఈ విషయాలను ప్రజలకు వివరించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ వడ్డెపల్లి నరసింహరాములు, జిల్లా ప్రదాన కార్యదర్శి రేసు శ్రీనివాస్, కొంపెల్లి రాజు, మల్యాల సాంబమూర్తి, పంజాల రాము, మాజీ సర్పంచ్ చిలువేరు రజిని భారతి, జిల్లా కార్యదర్శి ఉమా, శీలం సత్యనారాయణ, కూనమాళ్ళ పృథ్వి, అమల, కవిత, నాగలక్ష్మి, చింతం విజయరాణి, రవీంద్ర చారి, కందికొండ శ్రీనివాస్, మడ్లపెల్లి క్రాంతి, రమేష్ పాండ్య, కొక్కు సదానందం, వంగ అశోక్ తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్రస్థాయి క్రీడల్లో పాల్గొన్న సోషల్ వెల్ఫేర్

*నర్సంపేట, నవంబర్ 14, ప్రభాతవార్త*



తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాలలు 8వ రాష్ట్ర క్రీడా పోటీలను పాల్వంచ, భద్రాద్రి, కొత్తగూడెం నందు నిర్వహించగా పాఠశాల ప్రిన్సిపాల్ డా. కే వెంకటేశ్వర్లు, రీజనల్ కోఆర్డినేటర్ ప్రత్యూష, ఆధ్వర్యంలో నిర్వహించగా ఈ ఆటా పోటీల్లో విద్యార్థులు పాల్గొని అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. ఈ కార్యక్రమంలో జాయింట్ సెక్రటరి శారద, ఎండి. హుస్సేన్, స్పోర్ట్ స ఆఫీసర్ లక్ష్మణ్, హనుమంతునాయక్ అడీషనల్ సెక్రటరి పాల్గొన్నారు.

## ఘనంగా నెహ్రూ జయంతి వేడుకలు

*నర్సంపేట, నవంబర్ 14, ప్రభాతవార్త*

స్వాతంత్ర్య సమర యోధులు నేటి బాలలే రేపటి పౌరులని చెప్పిన భారతదేశ తొలి ప్రధాని శ్రీ జవహర్ లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకొని ముందుగా చిన్నారులకు బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపి రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నేత నర స ంపేట మాజీ శాసనసభ్యులు పెద్దలు దొంతి మాధవరెడ్డి నాయకత్వంలో నర్సంపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బత్తిని రాజేందర్ అధ్యక్షతన పట్టణంలోని నెహ్రూ విగ్రహానికి నర్సంపేట కాంగ్రెస్ పార్టీ నాయకులు పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట టిపిసిసి పెండం రామానంద్, నియోజకవర్గ కన్వీనర్ తక్కలపల్లి రవీంద్రరావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, మాజీ వైస్ ఎంపిపి చింతల సాంబరెడ్డి, ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్, కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్



ఎలకంటి విజయ్ కుమార్, మాజీ ఎంపిటిసి కాట ప్రభాకర్, ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షులు మెరుగు సాంబయ్య, ముస్లిం మైనార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ఎండీ మసూద్, మాజీ వార్డ్ మెంబర్ గాజుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

### భారత తొలి ప్రధానికి ఘనంగా నివాళ్లు

*నర్సంపేట, నవంబర్ 14, ప్రభాతవార్త*

జాతీయ బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని సంజీవని ఆశ్రమంలో బాలల దినోత్సవ వేడుకలు మహిళా శిశు సంక్షేమ శాఖ, బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అడీషనల్ కలెక్టర్ డాక్టర్ అశ్విని తనాజీ వకడే నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాల బాలికల బాగా చదువుకొని ఆశ్రమంలో కల్పిస్తున్న సౌకర్యాలను, వసతులను ఉపయోగించుకొని జీవితంలో పైకి రావాలని సమస్యలు వచ్చినప్పుడే ధైర్యంగా ఉండాలని జిల్లా యంత్రాంగం తరుపున బాలల అభివృద్ధికి అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమాధికారి ఎం. శారధ, జిల్లా బాలల సంరక్షణ అధికారి జీ. మహేందర్‌రెడ్డి పాల్గొని ఆశ్రమంలో డ్రాయింగ్, ఆటల పోటీలు, వ్యాసరచన, వకృత్వ పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు, జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సీడబ్ల్యూసి మెంబర్ ఆకులపల్లి మధు, నర్సంపేట సీడీపీవో శారధ, ఏసీడీపీవో విద్య, ఆశ్రమ నిర్వాహకులు, డా. మోహన్‌రావు, వినోద దపంతులు, అంగన్‌వాడి స్టేట్ ప్రెసిడెంట్ నల్ల భారతి, డిసిపివో సిబ్బంది రాజు, సరిత, సురేష్, ప్రణయ్, పద్మలత, సుమన్, శ్వేత తదితరులు పాల్గొన్నారు.

టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో....

స్వాతంత్ర్య సమరయోధుడు భారత దేశ మొదటి ప్రధాని చాచానెహ్రూ పుట్టిన రోజు(123 జయంతి) వేడుకలు టిఆర్ఎస్ పట్టణ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. నర్సంపేట పట్టణంలోని నెహ్రూ పార్కు సెంటర్లో ఉన్న నెహ్రూ విగ్రహానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మున్సిపల్ చైర్ పర్సన్ గుంటి రజిని కిషన్, పట్టణ పార్టీ అద్యక్షులు నాగెల్లి వెంకటనారాయణగౌడ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నల్ల మనోహర్‌రెడ్డి, గుంటి కిషన్, ఫ్లోర్‌లీడర్ మినుముల రాజు, పట్టణ కార్యదర్శి వీ. శ్రీధర్‌రెడ్డి, కౌన్సిలర్లు, తదితర టిఆర్ఎస్, అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

చెన్నారావుపేటలో....

భారత తొలి మాజీ ప్రధాని, స్వర్గీయ పండిట్ జవహర్‌లాల్ నెహ్రు జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా చేపట్టారు. ఈ మేరకు స్థానిక సిద్ధార్థ గురుకులంలో విద్యాసంస్థల చైర్మన్ కందిగోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించగా చిన్నారుల వేశాదారణలు చూపరులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో హెచ్ఎం కర్ణాకర్‌రెడ్డి, జగదీశ్వర్, ప్రదీప్‌కుమార్, భద్రు, విష్ణు, వేణు, గణేష్, రమేష్, కృష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు. అలాగే జాగృతి విద్యానికేతన్ పాఠశాలలో ఈ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఈగ సత్యనారాయణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నెక్కొండలో...

మండల కేంద్రంలోని సెయింట్ థెరిస్సా కాన్సెప్ట్ స్కూల్‌లో చాచా నెహ్రూ జన్మదిన వేడుకల సందర్భంగా బాలల దినోత్సవ వేడుకలు వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యారు థులు సాంస్కృతిక కార్యక్రమాలతో ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమంలో మంచి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సెయింట్ థెరిస్సా కాన్సెప్ట్‌స్కూల్ కరస్పాండెంట్ చల్లా యాకుబ్‌రెడ్డి, డాక్టర్ చల్లా మమత బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జ్యోతినాగశ్రీ, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

దుగ్గొండిలో....

మండలంలోని మందపల్లి ప్రాథమిక పాఠశాలలో సోమవారం బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ముందుగా మన భారత దేశ మొదటి ప్రధాని జవహారల్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు కర్ణకంటి రామ్మూర్తి మాట్లాడుతూ నెహ్రూకి పిల్లలు అన్నా గులాబి అంటే ఎంతో ఇష్టమన్నారు. అందుకోసమే నెహ్రూ పుట్టిన రోజున బాలల దినోత్సవం జరుపుకుంటారన్నారు. కాగా తొగర్రాయి పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవం నిర్వహించారు. అనంతరం సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఒడేటి తిరుపతి, ప్రధానోపాధ్యాయులు పద్మశ్రీ, ఉపాధ్యాయులు రమాదేవి, ఈదుల వీరస్వామి, నీరజ, తిరుపతిలు పాల్గొన్నారు. గిర్నిబావి మహాత్మజ్యోతిరావుపూలే గురుకుల పాఠశాలలో బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఆటల పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. అనంతరం నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ దేవేందర్, ఉపాధ్యాయులు ప్రభాకర్, రాజు, సుకుమార్, సురేష్, కోటి, కిరణ్, రమేష్, బషీర్, కర్ణాకర్, సుభాష్, కృష్ణమూర్తి, సంతోష్, సతీష్, ప్రేమలత, విద్యార్థులు పాల్గొన్నారు.

నల్లబెల్లిలో....

మండలంలోని భారత మాజీ ప్రధాని జవహార్‌లాల్ నెహ్రూ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల్లో బాలల దినోత్సవాన్ని సోమవారం ఘనంగా జరుపుకున్నారు. స్థానిక కస్తూర్బా గాంధీ బాలికల గురుకుల విద్యాలయంలో నల్లబెల్లి, పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో మాజ్యిక్ షో నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు సైబర్ క్రైమ్‌ల పట్ల





అప్రమత్తంగా ఉండాలని స్థానిక ఎస్ఐ నార్లాపురం రాజారాం పేర్కొన్నారు. మూడనమ్మకాలపై మేజీషియన్ లక్ష్మీనారాయణ అవగాహన కల్పించారు.



కొండాయిల్ పల్లి ప్రధామిక పాఠశాలలో బాలల దినోత్సవాన్ని జరుపుకోవడంతో పాటు నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాల్లర్పించారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు చిట్యాల తిరుపతిరెడ్డి నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించడంతో పాటు మిఠాయిల పంపిణి కార్యక్రమం చేపట్టారు. మొత్తంగా మండలంలోని నెహ్రూ జయంతి బాలల దినోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలోని పాఠశాలల ఉపాధ్యాయులు, నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పశువుల అక్రమ తరలింపుతో యద్ధేచ్ఛగా దందా

**-ఛత్తీస్‌ఘడ్ ఒడిస్సాల నుండి మహానగరాలను తరలింపు**

**-పల్లెల నుండి టాటా మ్యాజిక్‌లలో అంగడికి**

**-కాసులు కురిపిస్తున్న పశువుల అమ్మకాలు**

**-కళ్ళఎదుటే తరలిపోతున్న పట్టింపేది ..?**

**-అధికారుల నిర్లక్ష్యమే కారణమని ఆరోపణలు**

*తాడ్వాయి, ప్రభాతవార్త :*

ఏజెన్సీ ప్రాంతం నుండి అక్రమంగా పశువులను తరలిస్తూ దందా నిర్వహిస్తున్నారు. ఏజెన్సీ గ్రామాల నుండి టాటా మ్యాజిక్‌లు డీసీయం వాహనాలలో సంతలకు తరలిస్తూ అమ్మకాలు సాగిస్తున్నారు. పల్లెల్లోనే కాకుండా పొరుగు రాష్ట్రాలైన ఛత్తీస్‌ఘడ్, ఒడిస్సా ప్రాంతాల నుండి లారీలలో అనుమతులు లేకుండా అక్రమంగా పెద్దఎత్తున పశువులను తరలిస్తున్నారు. పశువుల తరలింపు మహానగరాలకు చేరుకుంటుందని పలు గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. పశువుల తరలింపు కబేలాలకు తరలిస్తూ మాంస విక్రయాలు చేస్తున్నారని అంటున్నారు. దీంతో పల్లెల్లో పశుసంపద కానరావడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు పట్టించుకోని పశువుల అక్రమ తరలింపును అడ్డుకట్ట వేస్తేనే పశువుల తరలింపు ఆగుతుందని అంటున్నారు. పశువుల తరలింపు యద్ధేచ్ఛగా సాగుతున్నప్పటికి అదికారులు ఏ మాత్రం పట్టించుకోవడం లేదని విమర్శలు వస్తున్నాయి. దళారులు గ్రామాల్లోకి వెళ్ళి అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని పశువులను తక్కువ ధరకు కొనుగోలు చేస్తూ నగరాలకు తరలింపు చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారని అంటున్నారు. ఈ క్రమంలో పశువుల అమ్మకాలతో కాసుల వర్షం కురుస్తుందని అంటున్నారు. గ్రామాల్లోని రైతులు వ్యాధుల భారిన పడితే మెరుగైన వైద్యం చేసుకునేందుకు ఆర్థిక స్థోమత లేకపోవడంతో కొద్దిపాటి ధరకే పశువులను విక్రయిస్తూ వైద్యం చేయించుకోవాల్సి న పరిస్థితి నెలకొందని అంటున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు పట్టించుకొని పశువుల అక్రమ తరలింపును అడ్డుకట్ట వేస్తూ చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. లేని యెడల రాబోయే రోజుల్లో



## ఘనంగా బాలల దినోత్సవం

*వెంకటాపురం(నూగూరు),నవంబర్14,ప్రభాతవార్త:*

మండల వ్యాప్తంగా సోమవారం నాడు బాలల దినోత్స వం పురస్కరించుకోని ఘనంగా నిర్వహించారు పాఠశాలల్లో విద్యార్డులు వివిద వేషదారణల్లో హాజరుకాగా ఆలుబాక జిల్లా పరిషత్ ఉన్నత పారశాల్లో స్వయంపాలన దినోత్స వం నిర్వహించగా విద్యార్డులే ఉపాద్యాయులుగా మారి పాఠాలు బోదించిగా బాలల దినోత్స వం అవశ్యకతను విద్యార్డులకు ఉపాద్యాయులు వివరించారు అలాగే జక్కులవారివీధిలోని అంగన్‌వాడి కేంద్రంలో బాలల దినోత్స వం ఘనంగా నిర్వహించారు చాచా నెహ్రు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్ళు అర్పించారు ఈసందర్భంగా వారు మాట్లాడుతూ దేశ మొదటి ప్రదాని అయిన చాచా నెహ్రుకి చిన్నపిల్లలు అంటే అమితమైన ప్రేమ ఉండేది అని అందుకే అయన జయంతి వేడుకను బాలలదినోత్స వంగా జరుపుకోవడం జరుగుతుంది అని విద్యార్డులకు వివరించారు ఈకార్యక్రమంలో ఈకార్యక్రమంలో ఉపాద్యాయులు బోల్లె శ్రీనివాస్, జయరామ్, నరిసింహారావు, అంగన్‌వాడి కేంద్రం వద్ద ధనలక్ష్మీ, సరోజిని చిన్నారుల తల్లిదండ్రులు పాల్గోన్నారు.



## ఎస్ఎంసి చైర్మన్ దాతృత్వం

**విద్యార్థులకు అరటి పండ్లు పంపిణీ**

**పాఠశాల అభివృద్ధి పై ప్రత్యేక శ్రద్ధ**

**చిల్డ్రన్స్ డే సందర్భంగా వెంకటాపూర్ కార్యక్రమాలు**

*వెంకటాపూర్, నవంబర్ 14, ప్రభాతవార్త :*

వెంకటాపూర్ జడ్పీహెచ్ఎస్ పాఠశాల ఎస్ఎంసీ చైర్మన్ చీకుర్తి రమేష్ బాలల దినోత్స వం పురస్కరించుకొని హైస్కూలు, ప్రైమరీ స్కూల్ విద్యార్థులకు అరటి పండ్లు, చాక్లెట్‌లు పంపిణీ చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు జనగాం బాబురావు ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్రతి ఒక్కరికి అరటి పండ్లు పంపిణీ చేయడంతో పాటు విద్యార్థులకు సోమవారం ప్రత్యేక ఆహారం అందజేశారు. ఎస్ఎంసి కమిటీ చైర్మన్ గా విధుల్లో చేరినప్పటి నుండి పాఠశాల అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నారు. అయితే బాలల దినోత్స వాన్ని పురస్కరించుకొని హైస్కూల్, ప్రైమరీ స్కూల్ పాఠశాలల్లో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు జనగాం బాబురావు, పెండ్యాల సలేంద్రంలు పలు కార్యక్రమాలు నిర్వహించారు. పండిట్ జవహర్ లాల్ నెహ్రూ ఫొటోకు పూలమాల వేసి నివాళులర్పించారు. ప్రైమరీ స్కూల్‌లో 1వ తరగతి నుండి 5వ తరగతి వరకు విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. హైస్కూల్‌లో క్విజ్ పోటీలు నిర్వహించారు. అనతరం బాలల దినోత్స వం ప్రత్యేకత గురించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రైమరీ స్కూల్ ఉపాధ్యాయులు ఓదెల వేణుగోపాల్, అడిచర్ల రాజయ్య, పోలు లావణ్య, కొంపల్లి జమున, హైస్కూల్ ఉపాధ్యాయులు ఫీరోజ్, శ్రీనివాస్, కిరణ్, అంబేద్కర్, మహేష్, పీఈటి నాగెందర్, సీఆర్పీ కుమార్ పాడియా, రికార్డు అసిస్టెంట్ సత్యం, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



## జంగాలపల్లి హైస్కూల్‌లో బాలల దినోత్సవం

*ములుగు, నవంబర్ 14, ప్రభాతవార్త :*

మండలంలోని జంగాలపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ఎస్. వీరెందర్ అధ్యక్షతన సోమవారం బాలల దినోత్స వం ఘనంగా జరుపుకున్నారు. పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ జవహర్ లాల్ నెహ్రూ భారతదేశం మొట్టమొదటి ప్రధానమంత్రని తెలిపారు. ఆయన బాల బాలికలు అంటే ఆయనకు ఎంతో ఇష్టమని, ఆయన జయంతిని బాలల దినోత్స వంగా జరుపుకుంటామని ఆయన అన్నారు. స్వాతంత్ర్య ఉద్యమంలో ఆయన ఎంతో కీలకంగా పోరాడి స్వాతంత్ర్య సముపార్జనకు తనవంతు కర్తవ్యం నెరవేర్చారని తెలిపారు. స్వాతంత్ర్య పోరాటంలో ఎన్నోసార్లు జైలు జీవితం గడిపారని ఆయన పేర్కొన్నారు. జైల్లో ఉన్నప్పుడు డిస్కవరీ ఆఫ్ ఇండియా అనే గ్రంథాన్ని రచించారని, నెహ్రూను చాచా అని, శాంతిదూత అని బిరుదుతో పిలుస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రవీందర్, వీరభద్రయ్య, సుధాకర్, కృష్ణమూర్తి, అరుణ కుమారి, విజయ, హమీద్, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.






## మేడారంలో రాష్ట్ర మహాసభలు

**-ఆదివాసీలు చైతన్యమయితేనే సమస్యలు పరిష్కారం**

**-బిర్సాముండా 147వ జయంతిని జరపాలి**

**-కొత్తగా రాష్ట్ర కమిటీ ఎన్నికోవడం జరుగుతుంది**

**-నేడు మేడారంలో బిర్సా ముండా 147వ జయంతి**

**-తుడుందెబ్బ జిల్లా అద్యక్షులు చింత కృష్ణ**

*తాడ్వాయి, ప్రభాతవార్త :*

ఆదివాసీల సమస్యలు పరిష్కారం కోసం నిర్వహించదలపెట్టిన రాష్ట్ర మహాసభలను తాడ్వాయి మండలంలోని మేడారంలో నేడు మంగళవారం నిర్వహిస్తున్నట్లు తుడుందెబ్బ జిల్లా అద్యక్షులు చింతకృష్ణ తెలిపారు. ఆదివాసీలు చైతన్యమైతేనే సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు. ఆదివాసీల అభివృద్ది కోసం నెలకొల్పిన ఐటిడిఏ ద్వారా సమస్యలు



పరిష్కరించబడకుండా కుంటుపడుతున్నాయని అన్నారు. ఆదివాసీ సంఘాలన్ని ఏకతాటిపై వచ్చి సమస్యల పరిష్కారం కోసం ఉద్యమించాలని అన్నారు. ఆదివాసీల అభివృద్ధి కోసం కృషి చేస్తున్న బిర్సా ముండా 147వ జయంతిని మహాసభల సందర్భంగా నిర్వహించాలని అన్నారు. తెలంగాణ జిల్లాల్లోని అన్ని ప్రాంతాల నుండి గిరిజన సంఘాలు, ఉద్యోగ సంఘాలు, మహిళా సంఘాలు, విద్యార్థి సంఘాలు అధిక సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర మహాసభల్లో రాష్ట్ర కొత్తకమిటీని ఎన్నుకోవడం జరుగుతుందని అన్నారు. దీర్ఘకాలికంగా నెలకొన్న సమస్యలను ఈ సందర్భంగా పరిష్కరించడం జరుగుతుందని అన్నారు. మండల కేంద్రమైన తాడ్వాయిలో మహాసభల పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తుడుందెబ్బ రాష్ట్ర అద్యక్షులు వట్టం ఉపేందర్, దబ్బాక శ్రావణ్, జిల్లా నాయకులు వెంకటేశ్వర్లు, దబ్బోబ రాములు, పాల్గొన్నారు.

## గిరి దర్బార్‌లో గిరజనుల వినతి

*ఏటూరు నాగారం, నవంబర్ 14 ,ప్రభాతవార్త:*

స్థానిక ఐటీడీఏ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన గిరిజన దర్బార్‌లో గిరిజనులనుంచి పలు వినతులను అసిస్టెంట్ ప్రాజెక్టు అధికారి వసంతరావు స్వీకరించారు. ఈ సందర్భంగా ఏపీఓ మాట్లాడుతూ గిరిజనుల సమస్యలపై త్వరితగతిన పరిష్కారం చూపాలంటూ వివిధ శాఖల అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఈసం మేఘన ఉస్మానియా మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్ సీటు వచ్చిందని, తాను నిరుపేద కుటుంబానికి చెందిన విద్యార్థిని, తన కాలేజీ ఫీజు చెల్లించే విషయంలో ఆర్థిక సహాయం అందించాలని వినతిపత్రంలో పేర్కొంది. మండలంలోని ఎక్కెల గ్రామానికి చెందిన ఈసం స్వరూప గోదావరి వరదల సమయంలో కాకతీయ మహిళా పొదుపు సంఘం ద్వారా వైటీసీ ట్రైనింగ్ సెంటర్ నందు గోదావరి వరద ముంపు బాధితులకు టీ, టిఫిన్, భోజనం అందించామని వాటికి సంబంధించిన బిల్లులు చెల్లించాలని వినతిపత్రం అందజేశారు. వివిధ ఆశ్రమ పాఠశాలలకు చెందిన డైలీ వైజ్ వర్కర్లు తమను పర్మినెంట్ ఉద్యోగులుగా గుర్తించాలని, ప్రతి నెల వేతనాలు చె ల్లించేలా చర్యలు తీసుకోవాలని, చనిపోయిన డైలీ వైజ్ వర్కర్ల కుంటుంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌డీసీ శ్రీరాములు, ఏవో దామోదర్ స్వామి, మహబూబాబాద్ ఆర్‌సీఓ రాజ్యలక్ష్మీ, పీహెచ్ఓ రమణ ,, హెచ్ఓ రాజ్ కుమార్, మేనేజర్ శ్రీనివాస్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# విజ్ఞానాన్ని పంచే భండాగారాలు గ్రంథాలయాలు

## యువత గ్రంథాలయాలను ఉపయోగించుకోవాలి

## పుస్తకం జీవితాన్నే మారుస్తుంది

## రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు



**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :** గ్రంథాలయాలు విజ్ఞానాన్ని పంచే భండాగారాలు అని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. జనగామ జిల్లాకేంద్రంలో సోమవారం గ్రంథాలయ వారోత్సవాలను రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ముఖ్య అతిథిగా హాజరై జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ పుస్తకాలు చదివే తెలంగాణ ఉద్యమం చేశారని, అలాగే అహింస మార్గంలో తెలంగాణ సాధించారన్నారు. పుస్తకాలు చదివితే విజ్ఞానం పెరుగుతుందని, అందుకోసం యువత గ్రంథాలయాలను ఉపయోగించుకోవాలన్నారు. ప్రతీ మండలకేంద్రంలో ఒక లైబ్రరీ ఏర్పాటు చేస్తామని, జనగామ జిల్లాకేంద్రంలో కొత్తగా మంచి గ్రంథాలయం కట్టడానికి నిధులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. అందరు కలిసికట్టుగా మన గ్రంథాలయాలను కాపాడుకుందా మన్నారు. వారోత్సవాలను 1968, నవంబరు 14నుంచి ప్రతియేటా నిర్వహిస్తుందని, ప్రతీ సంవత్సరం నవంబరు 14నుంచి 20వ తేదీ వరకు వారం రోజుల పాటు జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను నిర్వహిస్తుంటారని, కరోనా వల్ల రెండేళ్ల వారోత్సవాలు నిర్వహించుకోలేకపోయామన్నారు. గ్రామీణ ప్రాంతాల ప్రజలకు అన్నిరకాల పుస్తకాలు అందించాలనే లక్ష్యంతోనే 1919లో అఖిలభారత ప్రజాగ్రంథాలయ అసోసియేషన్‌ను స్థాపించడం జరిగిందని, కాలక్రమేణా ఇండియన్ లైబ్రరీ అసోసియేషన్‌గా మారిందన్నారు. పుస్తకం జీవితాన్నే మారుస్తుందని అందుకే గ్రంథాలయాలను సరస్వతి నిలయాలుగా పిలుస్తారని, ఇక్కడ విజ్ఞానాన్ని పెంపొందింపచేసుకుని ఉన్నత శిఖరాలకు చేరిన వారు ఎందరో ఉన్నారన్నారు. కంప్యూటర్ యుగంలో కూడా పుస్తకపఠనంపై యువత మొగ్గుచూపుతుందన్నారు. ఇంటర్నెట్ అందుబాటులోకి వచ్చిన తరువాత ఏ విషయమైనా నెట్‌లో సెర్చ్ చేస్తే సులువుగా దొరుకుతుందని, కానీ పుస్తక పఠనంలో ఉన్న తృప్తి నెట్ సెర్చింగ్‌లో లేదన్నారు. సాంకేతిక ఎంత పెరిగినా ఎన్నికంప్యూటర్లు వచ్చినా గ్రంథాలయ ప్రత్యేకత గ్రంథాలయానిదేనన్నారు. విద్యార్థులు గ్రంథాలను చదివి గొప్పవారిగా ఎదగాలని ఆకాంక్షించారు. ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి మాట్లాడుతూ గ్రంథాలయం ఒక దేవాలయం లాంటిదని, తెలియని విషయాలు పుస్తకపఠనం ద్వారా తెలుసుకుని జ్ఞానం పెంపొందించుకోవచ్చునన్నారు. స్థానిక ప్రజల సౌకర్యార్థం శాశ్వత గ్రంథాలయ భవన నిర్మాణంకోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని మంత్రిని కోరారు. కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య మాట్లాడుతూ స్వాతంత్ర్యోద్యమం కోసం నిశ్శబ్దంగా ఎన్నో ఉద్యమాలు జరిగాయని అందులో గ్రంథాలయాలు ఎంతో ఉపయోగపడ్డాయని తెలిపారు. జిల్లాలో గ్రంథాలయాలు లేని మండలాల్లో వెంటనే ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. మొన్న జరిగిన గ్రూప్ వన్ ప్రిపేర్ అయ్యేవారికోసం ప్రత్యేకంగా పుస్తకాలు తెప్పించామన్నారు. అనంతరం జిల్లా గ్రంథాలయ చైర్మన్ కృష్ణారెడ్డి సభ అధ్యక్షత వహించగా కార్యదర్శి వార్షిక నివేదికను చదివారు. కార్యక్రమంలో జడ్పీచైర్మన్ పాగాల సంపత్‌రెడ్డి, డీసీపీ సీతారాం, మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమున లింగయ్య, కౌన్సిలర్ వంగాల కళ్యాణి, బి.శ్రీనివాస్, పద్మ, డీఈవో కె.రాము, డీఐఈవో శ్రీనివాస్, రాంప్రసాద్, రవి పాల్గొన్నారు.

# వినతులను స్వీకరించిన కలెక్టర్



**భూపాలపల్లి, నవంబర్ 14, ప్రభాతవార్త**

జయశంకర్ భూపాలపల్లి కలెక్టర్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ భవేశ్‌మిశ్రా జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుండి వినతులను స్వీకరించారు. అదే విధంగా జిల్లాకు చెందిన 46 మంది తమ సమస్యలను కలెక్టర్‌కు పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రాలను అందజేశారు. వివిధ సమస్యలపై వచ్చిన వినతులను స్వీకరించి ఆయా విభాగాలకు చెందిన అధికారులకు పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేశారు. ప్రజల నుండి వచ్చిన వినతులను సత్వరమే పరిష్కరించుటకు అధికారులు తగిన చొరవ చూపాలని ఆదేశించారు.

# గిరిపుత్రుల సేవలో పోలీసు బాస్‌లు

## గుత్తికోయల ఆరోగ్యానికి ఉచిత వైద్య శిబిరం

## గుత్తి కోయల సంక్షేమమే పోలీసుల లక్ష్యం

## ములుగు ఎస్పీ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్

**ములుగు, నవంబర్ 14, ప్రభాతవార్త :** గుత్తి కోయల సంక్షమమే పోలీసుల లక్ష్యమని ములుగు ఎస్పీ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ అన్నారు. ములుగు జిల్లాలోని పస్రా గ్రామంలోని పిఎస్ఆర్ గార్డెన్‌లో జిల్లా పోలీసులచే సోమవారం మెగా ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ములుగు సబ్ డివిజన్‌లోని ఆదివాసీ గ్రామాల నుండి సూమారు 700 మందికి పైగా గిరిజనులు తరలివచ్చారు. గుత్తి కోయ గిరిజనులకు వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. ములుగు ఓఎస్‌డీ గౌస్ ఆలం, ఏఎస్పీ సుధీర్ ఆర్ కెకాన్‌లు పాల్గొన్న ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా ఎస్పీ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ ముఖ్య అతిథిగా హాజరై వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మొదట ఆయన బాలల దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న మారుమూల ఏజెన్సీ ప్రాంతాలలో నివసిస్తున్న గుత్తికోయ ప్రజల సమస్యలను పరిష్కరించడంలో భాగంగా ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఆదివాసీ గిరిజనుల కోసం ఏర్పాటు చేసిన ఇలాంటి వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఓఎస్‌డి గౌస్ ఆలం మాట్లాడుతూ వైద్యం, మెడిసిన్స్‌తో పాటు మాస్కులు, మఫ్లర్‌లు, సోప్స్, టూత్ పేస్ట్, బ్రష్‌తో కూడిన కిట్‌లను గిరిజనులకు అందించారు. ఈ వైద్య శిబిరానికి హాజరైన గిరిజనులకు భోజన సదుపాయం కల్పించారు. కాగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న వైద్య నిపుణులను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో డా.మధు, డా.సుకుమార్, సిఐ శంకర్, ఎస్ఐ కరుణాసాగర్, వెంకటాపూర్ ఎస్సై తాజోద్దిన్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.





# త్వరలో జిల్లాకు రానున్న ముఖ్యమంత్రి కేసీఆర్

## పట్టణ సుందరీకరణ పనులు త్వరితగతిన పూర్తిచేయాలి

## అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ కె. శశాంక



**మహబూబాబాద్, నవంబర్ 14, ప్రభాతవార్త:** త్వరలో జిల్లాలోని పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాలను పురస్కరించుకొని రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ పర్యటించనున్నందున పట్టణ సుందరీకీరణంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ కె. శశాంక అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయంలో మున్సిపాలిటీ అభివృద్ధి పనులపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ అసంపూర్తిగా ఉన్న పనులకు త్వరగా పూర్తి చేయాలని ప్లాంటేషన్ ఒకే తీరుగా ఉండాలని, మొక్కలు లేని చోట మొక్కలు పెట్టాలని, ఫుట్‌పాత్‌లు, డివైడర్‌లు అందంగా తీర్చి దిద్దాలని సూచించారు. రోడ్లు అందంగా కనిపించేవిధంగా రోడ్డుపై మార్కింగ్ చేయాలని, అదేవిధంగా రోడ్లపై ఉన్న మట్టిని తొలగించి మొక్కలకు నీరు పోయాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అభిలాష అభినవ్, వివిధ శాఖల జిల్లా అధికారులు రమాదేవి, సన్యాసయ్య, ప్రసన్న రాణి, సురేష్, తనేశ్వర్, సాయిబాబా, రంజిత్, సూర్యనారయణ, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతీ విద్యార్థి ఆంగ్లంలో పట్టుసాధించాలి

## రాష్ట్ర విద్యాశాఖ డైరెక్టర్ శ్రీదేవసేన





**స్టేషన్‌ఘన్‌పూర్, నవంబరు14 ప్రభాతవార్త :** స్టేషన్‌ఘన్‌పూర్ మండలం చాగల్లు గ్రామంలోని ప్రాథమిక పాఠశాలను రాష్ట్ర విద్యాశాఖ డైరెక్టర్ శ్రీదేవసేన ఐఏఎస్, జనగామ జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య సోమవారం తనిఖీ చేశారు. ఈసందర్భంగా జరుగుతున్న అభివృద్ధి పనులను వారు పరిశీలించారు. చదువులో విద్యార్థుల సామర్థ్యాన్ని గమనించారు. కొద్దిసేపు విద్యార్థులకు బోధన చేశారు. ఈసందర్భంగా దేవసేన మాట్లాడుతూ ప్రభుత్వ బడులలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మన ఊరు మనబడి కార్యక్రమంలో భాగంగా ఈ పాఠవాల కూడా ఎంపికైందన్నారు. అందులో భాగంగా పాఠశాల తనిఖీకి రావడం జరిగిందన్నారు. పాఠశాలలో అభివృద్ధి పనులు పనితీరు బాగుందన్నారు. తొలిమెట్టు కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలల్లో ఆంగ్లబోధన ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. విద్యార్థులు ఆంగ్లంలో పట్టు సాధించాలంటే ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ద వహించాలని సూచించారు. పాఠశాల ఆవరణలో చెట్లు నాటి పచ్చని వాతావరణం నెలకొల్పాలని తెలిపారు. అనంతరం బాలల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు చాక్లెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్, డీఈవో కె.రాము, ఏఎంవో శ్రీనివాస్, ఎంఈవో భగవాన్, నోడల్ అధికారి అజమోయినుద్దీన్, కాంప్లెక్స్ హెచ్‌ఎం కొమురయ్య, ఆర్ఐ రవీందర్, పాఠశాల హెచ్‌ఎం సోమనర్సయ్య పాల్గొన్నారు.

# వరంగల్ వార్త

## వినతుల స్వీకరణకే పరిమితమౌతున్న బల్దియా ప్రజావాణి



### ప్రజల సమస్యలకు పరిష్కారం శూన్యం

ప్రభాతవార్త, పోచమ్మమైదాన్

గ్రేటర్ వరంగల్ మహానగరంలో సోమవారం బల్దియా ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్‌లో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో వివిధ విభాగాల అధికారులు పాల్గొనగా నగర ప్రజల నుంచి పెద్ద ఎత్తున వినతులు స్వీకరించడం జరిగింది. ఫిర్యాదుల వివరాల్లోకి వెళితే ఇంజనీరింగ్ విభాగం 13, మంచీనీటి సరఫరా విభాగం 3, టౌన్ ప్లానింగ్ విభాగం 30, పన్నుల విభాగం 13, ప్రజారోగ్య, శానిటేషన్ విభాగం 4, ఉద్యానవన విభాగం 1, మొత్తం 64 విభాగాల వారీగా అధికారులు ప్రజల నుంచి అందుకున్న వినతుల వివరాలను వెల్లడించారు. ప్రతి సోమవారం బల్దియా కార్యాలయంలో నిర్వహిస్తున్న ప్రజావాణిలో అన్ని విభాగాల కంటే టౌన్ ప్లానింగ్, పన్నుల విభాగాలకు సంబంధించిన ఫిర్యాదులు ప్రజావాణిలో అనేక మార్లు ఫిర్యాదులు అందుతున్నప్పటికీ సంబంధిత అధికారులు ప్రజలకు ఆశించిన స్థాయిలో పరిష్కారాలు చూపడం లేదని ముఖ్యంగా టౌన్ ప్లానింగ్ విభాగం నుంచి నగరంలో అక్రమ నిర్మాణాలు, పర్మిషన్ లేని నిర్మాణాలతో పాటు ఇండ్ల నిర్మాణాల విషయంలో బాధితుల నుంచి ఫిర్యాదులు చేసిన సమస్యల పరిష్కారానికై అధికారులు చొరవ చూపడం లేదని బహిరంగ విమర్శలు వినిపిస్తున్నాయి. ఆ సమస్యలపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తున్నప్పటికీ ఫలితం మాత్రం శూన్యమని సమస్యలపై ప్రజలు సంబంధిత అధికారులను సంప్రదిస్తూ వారు కిందిస్థాయి సిబ్బందితో మాట్లాడినా ఫలితం మాత్రం శూన్యమని ప్రజలు సమస్యలపై నెలల తరబడి ఆఫీసుల చుట్టూ తిరిగిన కాలయాపనతో బాధితులను ముప్పు తిప్పలు పెడుతున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఈ సందర్భంగా బల్దియా సిబ్బంది నిర్లక్ష్యం పై నగర ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా నగర మేయర్, కమీషనర్ చొరవ తీసుకొని సంబంధిత బల్దియా కార్యాలయానికి వచ్చిన ఫిర్యాదులు, బాధితులు వారి సమస్యలపై అధికారులను సంప్రదిస్తున్న ప్రజలకు అందుబాటులో ఉండి త్వరగా సమస్యలు పరిష్కారమయ్యే విధంగా చర్యలు తీసుకొవాలని ప్రజలు కోరుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కమీషనర్ రవీందర్ యాదవ్, ఎస్ఈ కృష్ణారావు, సెక్రటరీ విజయలక్ష్మి, డిప్యూటీ కమీషనర్లు జోనా శ్రీనివాస రెడ్డి, సీహెచ్ఓ డాక్టర్ రాజేష్, పలు విభాగాల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత విద్యుత్ పథకాన్ని ఉపయోగించుకోవాలి

### ఎస్సీ ఎస్టీ లకు రాష్ట్ర ప్రభుత్వం సదవకాశం

### విద్యుత్ ఏఈ కుమారస్వామి

వేలేరు నవంబర్ 14(ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఉచిత విద్యుత్ పథకాన్ని మండలంలోని ఎస్టీ ఎస్సీలు ఉపయోగించు కోవాలని విద్యుత్ ఏఈ కుమారస్వామి ఒక ప్రకటనలో తెలిపారు. 100 యూనిట్ల లోపు విద్యుత్ వినియోగించే వారికి మాత్రమే రాయితీ కోసం విద్యుత్ అధికారులకు ఇవ్వాల్సిన పత్రాలు మీ సేవ ద్వారా ఇవ్వబడిన కుల ధృవీకరణ సర్టిఫికెట్, రెంట్ బిల్లు జిరాక్స్, ఫోన్ నెంబర్ ఈ నెల 26లోపు పైన పేర్కొనబడిన ధ్రువపత్రాలను విద్యుత్ కార్యక్రబంలో సమర్పించాలని తెలిపారు. ఇంటి ప్రస్తుతం విద్యుత్ చార్జీల బకాయిలు పూర్తిగా కట్టేసి ఉండాలని అన్నారు.

## పండిత్ జవహార్ లాల్ నెహ్రూకు ఘన నివాళి

### టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రాజనాల



ప్రభాతవార్త, పోచమ్మమైదాన్

గ్రేటర్ వరంగల్ జిల్లా తూర్పు నియోజకవర్గంలోని ఎస్‌బీఐ బ్యాంక్ సర్కిల్‌లో నవంబర్ 14 సోమవారం బాలలదినోత్సవం పురస్కరించుకొని పండిత్ జవహార్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించిన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రాజనాల శ్రీహరి అనంతరం ఆయన మాట్లాడుతూ నేటి బాలలే రేపటి నవ భారత నిర్మాతలు వారి బంగారు భవిష్యత్తు కోసం మనమంతా కృషి చేయాలని బాలల శ్రేయస్సే లక్ష్యంగా తెలంగాణని దేశానికి ఆదర్శంగా తీర్చిదిద్ది భవిష్యత్తులో భావితరాలకు మనమందం ఆదర్శంగా నిలవాలని ఈ సందర్భంగా చిన్నారులందరికీ బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రజినీకర్ టిల్లు, కుమ్మరి రాజశేఖర్, గంద్రకోట రామ్ చందర్, పాల్గొన్నారు .

## ఘనంగా చిల్డ్రన్స్ డే వేడుకలు

ఎల్కతుర్తి, నవంబర్ 14, ప్రభాతవార్త

మండలంలోని దామెర చింతలపల్లి తదితర గ్రామాల్లో విద్యార్థినీ విద్యార్థులు చిల్డ్రన్స్ డేను ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా మండల విద్యాధికారి ఈసారి రవీందర్ హాజరై వారు మాట్లాడుతూ అధ్యాపకులు విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థినీ విద్యార్థుల పట్ల నిర్లక్ష్యంగా ఉండకుండా వారి మనోభవాలను గుర్తించి విద్యా విధానం నేర్పించాలన్నారు. విద్యార్థినీ విద్యార్థులు తల్లిదండ్రుల పట్ల గురువుల పట్ల స్నేహితుల పట్ల మంచి విధానాన్ని అవలంభించుకుంటే వారి పెరుగుదలలో మార్పు ఉంటుందని పాఠశాలలో హెచ్ఎంలు అధ్యాపకులు ఇలాంటి పండగలను ఏర్పాటు చేసుకోవడంలో ఆనందంగా ఉందని మండల విద్యాధికారి ఈసారి రవీందర్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీఎస్ పాఠశాల హెచ్ఎం సాల్మాన్ రాజ్ వివిధ గ్రామాల పాఠశాలలప్రధానోపాధ్యాయులు, అధ్యాపకులు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ చీఫ్‌విప్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన కార్మికులు



మామునూర్, నవంబర్14, ప్రభాతవార్త:

భవన నిర్మాణ రంగాల కార్మికుల సంఘం రాష్ట్ర కమిటీ యొక్క గౌరవ అధ్యక్షులు ఎంజాల మల్లేశం, ప్రధాన కార్యదర్శి తేలు సారంగపాణి సలహా మేరకు రాష్ట్ర అధ్యక్షులు దరిపెల్లి చంద్రం అధ్వర్యంలో వరంగల్ జిల్లా నుండి పలువురు కార్మిక నాయకులకు రాష్ట్ర కమిటీలో చోటు కల్పించారని తెలిపారు. అనంతరం రాష్ట్ర అధ్యక్షులు, చంద్రం, మల్లేశం మాట్లాడు తూ కమిటీ బలోపేతం, కార్మికుల ఐక్యతతో కార్మికుల హక్కులు సంక్షేమ పథకాల సాధన దృష్ట జిల్లా కమిటీలు నియమించడం జరుగుతుందని తెలిపారు. నూతన కమిటీలో మిల్లర్ల కన్వీనర్ గా పెద్ది రఘుపతి రెడ్డి, ప్లంబర్ గా సత్యం, హన్మకొండ డివిజన్ అధ్యక్షుడు గా కొండయ్య ను నియమించారు. ఈ సందర్భంగా ఎన్నుకొబడిన సభ్యులందరూ ఎమ్మెల్యే దాస్యం వినయ్ బాస్కర్ ను మర్యాద పూర్వకంగా కలిని సంఘ సమస్యలు విన్నవించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ఇమ్మడి బాబు, హన్మకొండ జిల్లా అధ్యక్షుడు మహ్మద్ సాధీక్, బిక్షపతి, సదానందం, సారంగపాణి, శివ, రాజు, మల్లయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## చిల్డ్రన్స్ డే సందర్భంగా అవగాహన ర్యాలీ

### ఖాజీ పేట ట్రాఫిక్ ఇన్స్‌పెక్టర్ కె.రామకృష్ణ

వరంగల్ క్రైమ్ నవంబర్ ప్రభాతవార్త:

చిల్డ్రన్స్‌డే సందర్భంగా ఖాజీపేట ట్రాఫిక్ పోలీసుల అధ్వర్యంలో అవగాహనా ర్యాలీ నిర్వహించం జరిగిందని కాజీపేట్ ట్రాఫిక్ ఇన్స్‌పెక్టర్ కె.రామకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిల్డ్రన్స్‌డే సందర్భంగా గ్రీన్ వుడ్ స్కూల్ విద్యార్దులతో యజమాన్యం ఆధ్వర్యములో ర్యాలీ నిర్వహించడం జరిగింది. మైనర్ పిల్లలు డ్రైవింగ్ పైన అవగాహన కల్పించామని, చిన్న పిల్లలు ఎట్టి పరిస్దితులో డ్రైవింగ్ చేయకూడదని తెలిపారు. మైనర్ డ్రైవింగ్ చేసి పోలీస్ వారికి పట్టుబడితే పేరెంట్స్ కి జైలు శిక్ష పడుతుందని అన్నారు. పేరెంట్స్ డ్రైవింగ్ చేసే సమయంలో టూవీలర్ హెల్మట్ పెట్టుకోవాలని, ఫోర్ వీలర్లు సీట్ బెల్ట్ పెట్టుకోవాలని సూచించారు. తల్లిదండ్రులు నడుచుకును విదానమే పిల్లలు అనుసరిస్తారని, పిల్లలు కూడా వారి యొక్క పేరెట్స్ తప్పకుండా పాటించే విధముగా చూడాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో 300 మంది స్టూడెంట్, గ్రీన్‌వుడ్ స్కూల్ యజమాన్యం, ట్రాఫిక్ ఇన్స్‌పెక్టర్ ట్రాఫిక్ సిబ్బంది తదితరులు.



## మానవత్వం చాటుకున్న వరంగల్ జిల్లా కలెక్టర్ గోపి



ప్రభాతవార్త, పోచమ్మమైదాన్

గ్రేటర్ వరంగల్ కలెక్టర్ కార్యాలయంలో సోమవారం ఎమ్మార్వోల సమావేశం ఏర్పాటు చేయడంతో సోమవారం జరగాల్సిన ప్రజావాణి రద్దు అవడం జరిగింది. ఈ విషయం రైతులు జిల్లా కలెక్టర్‌కు తమతమ వినతులు తీసుకొని కలెక్టర్ కార్యాలయానికి చేరుకోవడం జరిగింది. పదుల సంఖ్యలో రైతులు తమ సమస్యల కోసం కలెక్టర్ ఆఫీస్‌కు రావడాన్ని గమనించిన కలెక్టర్ మానవత్వంతో ఆయన ఎమ్మార్వోల సమావేశానికి కొంతసేపు విరామం తెలిపి, రైతుల సమస్యలను పరిశీలించి ధృవపత్రాలను స్వీకరించిన వరంగల్ జిల్లా కలెక్టర్ బి.గోపి ఈ సందర్భంగా రైతులు కలెక్టర్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## రామ అమృతవర్షిని, రామ భవిష్యలకు కార్తీక నంది అవార్డులు




పోచమ్మమైదాన్, నవంబర్ 14, ప్రభాతవార్త

శ్రీ వాగ్దేవి వాద్య సంగీత కళా నృత్య సంస్కృతి సంస్థకు చెందిన కార్యక్రమ నిర్వాహకుడు, స్థాపకుడు బి.నాగేంద్ర యాదవ్ ఆధ్వర్యంలో కార్తీక నృత్యోత్సవం బెంగుళూరు అంబేద్కర్ భవన్‌లో జరిగినది. దీనికి యలహంక ఎమ్మెల్యే బిడీఏ చైర్మన్ టీటీడీ బోర్డు మెంబర్ ఎస్ ఆర్ విశ్వనాథ్ ముఖనయ అతిథిగా పాల్గొన్నారు. ఈ నృత్య ఉత్సవంలో మంచి ప్రదర్శన ప్రదర్శించినందుగాను వరంగల్ భద్రకాళి నృత్య కృళా క్షేత్రానికి చెందిన డాక్టర్ సామల సదా శివుడు గురువుగారి శిష్య బృందం (తేజస్వి హైస్కూల్, నయింనగర్‌కు) చెందిన రామా అమృత వర్షిని, రామ భవిష్య లను కార్తీక నంది అవార్డులతో ఎమ్మెల్యే ఎస్ఆర్ విశ్వనాథ్ గౌరవపూర్వకంగా సత్కరించారు. ఇంతకు ముందు కూడా ఈ శిష్య బృందం మన రాష్ట్రం, ఆంధ్ర రాష్ట్రంలో అనేక నృత్య ప్రదర్శనలు చేసి గౌరవమైన పెద్దలచే మన్ననలు పొందారు.

## ఎం.డి.ఇర్ఫాన్ కు బంగారు పథకం

వరంగల్ నవంబర్ 14ప్రభాతవార్త:

హైదరాబాద్ కోట్ల విజయభాస్కర్ రెడ్డి స్టేడియంలో జరిగిన మాస్టర్ కేశవ్ కరాటే అకాడమీ ఇండియా అధ్వర్యంలో సెకండ్ ఇంటర్నేషనల్ ఓపన్ ఆల్‌స్టైల్ మార్షల్ ఆర్ట్స్ ఛాంపియన్షిప్ 2022కరాటే పోటీలలో 12 సంవత్సరాల లోపు బాలుర విభాగంలో వరంగల్ కొత్తవాడ గోల్డెన్ కిడ్స్ హైస్కూల్‌లో 5వ తరగతి చదువుతున్న యం.డి.ఇర్ఫాన్ వ్యక్తి గత పోటీలో బంగారు పథకం సాధించాడు. ప్రపంచవ్యాప్తంగా సుమారు 13 దేశలకు చెందిన మూడు వేల మంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా గోల్డ్‌మెడల్ సాధించాన ఇర్ఫాన్ ను స్కూల్ ప్రిన్సిపాల్ మాధవి,టీచర్స్ కరాటే మాస్టర్ బండారి సంతోష్, దినేష్ తేజ, సుప్రియ, గణేష్ పాల్గొన్నారు.



# జనగామ వార్త

## బాలసదనంలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

**జనగామ టౌన్, నవంబరు14 ప్రభాతవార్త :**
మహిళలు, పిల్లలు, దివ్యాంగులు, వయోవృద్ధుల శాఖ, బాలలపరిరక్షణ విభాగం జనగామ ఆధ్వర్యంలో బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా సంక్షేమ అధికారి జయంతి అధ్యక్షతన జనగామ బాలసదనంలోని బాలికలతో బాలల దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య, డీసీపీ సీతారాం ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈసందర్భంగా వారు బాలికలతో కలిసి కేక్ కట్‌చేసి బాలలదినోత్సవ శుభాకాంక్షలు తెలియచేశారు. అనంతరం ఆటలపోటీలు, ఎస్సే రైటింగ్, డ్రాయింగ్, సింగింగ్ పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులను కలెక్టర్ శివలింగయ్య చేతులమీదుగా అందచేశారు. అనంతరం కలెక్టర్ శివలింగయ్య మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులని వారి అభ్యున్నతికి, సమాజంలో ప్రతీ ఒక్కరిపైన బాధ్యత ఉందని పేర్కొన్నారు. బాలల హక్కులను కాపాడాల్సిన బాధ్యత తల్లిదండ్రులదే కాదని అందరం కూడా బాలల హక్కులను సామాజిక బాధ్యతగా తీసుకోవాలని తెలియచేశారు. బాలల హక్కులుపరిరక్షణకు ప్రభుత్వ అధికారులు నిరంతరం కృషి చేస్తున్నారని, గ్రామస్థాయి నుంచి జిల్లాస్థాయి వరకు బాలలపై జరిగే హింస, వేధింపులు, దోపిడీ, నిర్లక్ష్యం, బాలల హక్కుల ఉల్లంఘన సంఘటనలు ఎప్పటికప్పుడు తెలుసుకుంటు బాలల పరిరక్షణ అధికారులు స్పందిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా బాలల పరిరక్షణ విభాగం అధికారి ఎల్.రవికాంత్, సీడబ్ల్యుసీ చైర్‌పర్సన్ ఉప్పలయ్య, మెంబర్ శ్రీలత, బాలసదనం సూపరింటెండెంట్ వేరోనికా, ఐసీపీఎస్ సిబ్బంది పీవో ఐసీ స్వప్నరాని, సోషల్‌వర్కర్ ప్రణయ్, అవినాష్, ఔట్‌రీచ్ వర్కర్ రంజిత్, చైల్డ్ సిబ్బంది పద్మావతి, రాజశేఖర్ పాల్గొన్నారు.



## అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలి

**జఫర్‌గడ్, నవంబరు14 ప్రభాతవార్త :**
అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తే మండలం మరింత అభవృద్ధి చెందుతుందని ఎంపీపీ రడపాక సుదర్శన్ అన్నారు.



సోమవారం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీపీ అధ్యక్షతన మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా అన్ని శాఖలపై సమీక్ష నిర్వహించిన అనంతరం మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులు అధికారులు సమన్వయంతో పనిచేస్తే తప్పకుండా మీమీ గ్రామాల్లో ప్రగతి సాధించడమే కాదు ఉత్తమ గ్రామపంచాయతీలుగా ఎంపిక కావడానికి అవకాశం ఉందన్నారు. అదేవిధంగా ఉపాధిహామీ పనులు చేపట్టి బిల్లులు రావడంలేదని కోణాచలం సర్పంచ్ సంపత్‌రెడ్డి సభ దృష్టికి తీసుకెళ్లారు. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ ఇల్లందుల బేబి శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ గుజ్జరి రాజు, ఎంపీడీవో శ్రీధర్‌స్వామి, తహసీల్దార్ స్వప్న పాల్గొన్నారు.

## కొండెంగ ఇబ్బందులనుంచి ప్రజలకు విముక్తి కలిగించిన ఫారెస్ట్‌అధికారులు

**బచ్చన్నపేట, నవంబరు14 ప్రభాతవార్త :**
మండలంలోని చిన్నరామన్‌చర్ల గ్రామంలో కొండెంగ ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్న విషయమై అటవీశాఖ అధికారులకు చేసిన ఫిర్యాదు మేరకు అధికారులు స్పందించారు. సోమవారం రెస్క్యూ టీం సహా



యంతో గ్రామంలో కొండెంగను గుర్తించి దానికి మత్తుమందు ఇచ్చి బంధించినట్లు అధికారులు తెలిపారు. బంధించిన కొండెంగను ప్రాథమిక చికిత్స నిర్వహించిన అనంతరం వరంగల్‌లోని జులాజికల్‌పార్క్‌కు తరలించడం జరుగుతుందని వారు తెలిపారు. వన్యప్రాణుల వలన ఎలాంటి ఇబ్బందులు కలిగినా వెంటనే డీఎఫ్ఓ సెల్ నెంబర్ 9440810093 లేదా ఎఫ్ఆర్‌వో సెల్ నంబర్ 9398946440 నంబర్లను సంప్రదించాలని వారు కోరారు.

## సోమన్న ఆలయంలో రాష్ట్రవిద్యాశాఖ డైరెక్టర్ దేవసేన పూజలు

**పాలకుర్తి, నవంబరు14 ప్రభాతవార్త :**
రాష్ట్ర విద్యాశాఖ డైరెక్టర్ శ్రీదేవసేన సోమవారం పాలకుర్తిలోని శ్రీసోమేశ్వర లక్ష్మీనరసింహాస్వామి ఆలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఆలయ అధికారులు పూజారులు దేవసేనకు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఆలయ అధికారులు ఆమెను ఘనంగా సత్కరించారు. ఆమె వెంట ఎంపీపీ నల్లనాగిరెడ్డి, ఆలయ అధికారులు, అర్చకులు సిబ్బంది ఉన్నారు.

## ప్రజాసమస్యలపై వాడీ వేడీగా మండల సర్వసభ్య సమావేశం

### - అధికారుల నిర్లక్ష్యపు పనితీరుపై ఎమ్మెల్యే ఆగ్రహం

**బచ్చన్నపేట, నవంబరు14 ప్రభాతవార్త :**
ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించడంలోను, ప్రజాసంక్షేమ పథకాలను లబ్ధిదారులకు అందించడంలోను అధికారులు విఫలమవుతున్నారని, నిర్లక్ష్యపు అధికారులపై చర్యలు తప్పవని జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి ఆగ్రహం వ్యక్తంచేశారు. సోమవారం మండలకేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీపీ నాగజ్యోతి అధ్యక్షతన జరిగిన మండల సర్వసభ్య సమావేశంకు ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా అధికారులను, సభ్యులనుద్దేశించి మాట్లాడుతూ ప్రజాసమస్యలపట్ల ప్రజా ప్రతినిధులు అధికారుల దృష్టికి తీసుకొచ్చినప్పటికీ వారు చేసే విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తున్నారని అలాంటివారిపై చర్యలు తప్పవన్నారు. చిన్నరామన్‌చర్ల గ్రామంలో ప్రజల సమక్షంలోనే బాధ్యతగల ఫారెస్ట్ అధికారికి ప్రజాసమస్యలపై ఫోన్‌చేస్తే సరైన జవాబు చెప్పలేక ఏం చేసుకుంటావో చేసుకోమని కొండల్‌రెడ్డి వ్యాఖ్యలపై తక్షణ చర్యలు తీసుకోవాలని గ్రామసభ మండల సర్వసభ్య సమావేశంలో సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. ఈ విషయంలో ఫారెస్ట్ అధికారి కొండల్‌రెడ్డి క్షమాపణ కోరారు. అయినప్పటికీ అతనిపై చర్యలు తీసుకోవాలని సభ్యులు డిమాండ్‌చేశారు. సర్పంచ్ సతీష్‌రెడ్డి మాట్లాడుతూ ఐకేపీ కొనుగోలు కేంద్రాలు ఏపీఎం నిర్లక్ష్యం ద్వారానే 13కొనుగోలు కేంద్రాలకు ప్రస్తుతం ఐదు కేంద్రాలకు పరిమితమైందన్నారు. మహిళ సంఘాల ఆర్థికాభివృద్ధికి ఏపీఎంగా ఏమాత్రం సహకరించడం లేదని, ఉన్న సెంటర్లు కూడా ఎత్తివేసేలా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. ఈవిషయమై ఎమ్మెల్యే డీపీఎంతో ఫోన్‌లో మాట్లాడి కొనుగోలు కేంద్రాలు దిగజారే పరిస్థితి చేయకూడదని, సర్పంచ్‌లు అభిప్రాయం తీసుకోకుండానే కొనుగోలు కేంద్రాలను పీఏసీఎస్‌కు ఎలా అప్పగించారని ప్రశ్నించారు. వైస్ ఎంపీపీ కల్లూరి అనిల్‌రెడ్డి మాట్లాడుతూ అంగన్‌వాడీ లలో ఇటీవల కుళ్లిపోయిన కోడిగుడ్లు సరఫరా చేస్తున్నారని, ఈవిషయమై అంగన్‌వాడీ టీచర్లు చూసుకోకపోవడం వారు తమ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకరాకపోవడం జరుగుతుందన్నారు. ఈవిషయంపై ఎమ్మెల్యే ఐసీడీసీ సూపర్‌వైజర్లపై ఆగ్రహం వ్యక్తంచేస్తూ ఇలాంటి పొరపాట్లు జరగకుండా చూడాలని సూచించారు. అధికారులు ప్రజా ప్రతినిధులకు సహకరించకపోతే వ్రాతపూర్వకంగా తమ దృష్టికి తీసుకరావాలన్నారు. అలాంటి నిర్లక్ష్యపు అధికారులపై చర్యలు తీసుకుంటామన్నారు. బచ్చన్నపేట మార్కెట్‌ను మార్కెట్ కమిటీగా ఏర్పాటు చేసేందుకు తమవంతు కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే తవలిపారు. మార్కెటింగ్‌కు 12ఎకరాల స్థలం ఉందని, రెండు పాత, కొత్త గోదాముల వసతి ఉన్నాయని, బచ్చన్నపేట అనువైన స్థలంగా ఉన్నందున సీఎం దృష్టికి తీసుకవెళ్లామని, త్వరలోనే మార్కెటింగ్ ఏర్పడబోతుందన్నారు. అలాగే మొండికుంట నుంచి పోచన్నపేట వరకు బీటీరోడ్డును రూ.1కోటి 60లక్షలతోత్వరలోనే నిర్మాణం పనులు చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లారైతుబంధు సమితి అధ్యక్షులు రమణారెడినడ, జడ్పీవైస్‌చైర్‌పర్సన్ గిరబోయిన భాగ్యలక్ష్మీ, ఎంపీపీ నాగజ్యోతి, ఎంపీడీవో రఘురామకృష్ణ, తహసీల్దార్ వినయ్‌లత, పలుశాఖల అధికారులు, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు, మండల ప్రజాపరిషత్ సిబ్బంది పాల్గొన్నారు.



## తానేదార్‌పల్లి జీపీలో విచారణ జరిపిన ఎంపీవో

**స్టేషన్‌ఘన్‌పూర్, నవంబరు14 ప్రభాతవార్త :**
స్టేషన్‌ఘన్‌పూర్ మండలం తానేదార్‌పల్లి గ్రామంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో వివిధ పనులపై నోటీసుబోర్డులో రాయడంలేదు. అలాగే ఎటువంటి రికార్డులు మెయింటనెన్స్ చేయడం లేదని, సరియైన సమయంలో గ్రామసభలు నిర్వహించడం లేదని,అదేవిధంగా వివిధ శాఖలకు సంబంధించిన సిటిజన్ చార్ట్స్ వేయించాలని, గ్రామసభలో గ్రామ పంచాయతీ తీర్మానించిన పనుల పరిష్కారంలో జాప్యం ఏర్పడుతుందని, ఈసమస్యలపై ఎంపీవో చేత విచారణ జరిపించి సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గ్రామస్తుడు బత్తిని అశోక్ మూడునెలల క్రితం ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. అదేవిధంగా తానేదార్ పల్లి గ్రామంనుంచి నమిలిగొండ గ్రామ వెళ్లే రోడ్డు 30ఫీట్లు ఉండాల్సిన రోడ్డు ఇరుపక్కల భూమి అన్యాక్రాంతం కావడంతో కేవలం పదిఫీట్లు మాత్రమే రోడ్డు మిగిలిందని, ఆ ఇరుకులోనే చెట్లను నాటడం జరిగిందన్నారు. ఆ రోడ్డును వెడల్పుచేసి చెట్లునాటాలని నోటీసుబోర్డులో వాటర్‌షెడ్ కమిటీ పేర్లురాయాలని, కాలువలు వెడల్పు చేయాలని అశోక్ కోరారు. ఈమేరకు కలెక్టర్ ఆదేశానుసారం విచారణ జరిపి వారం రోజుల్లో నివేదిక ఇవ్వాలని జిల్లాపంచాయతీ అధికారి స్టేషన్‌ఘన్‌పూర్ ఎంపీవో సుధీర్‌కుమార్‌కు లెటర్ పంపించారు. ఈసందర్భంగా సోమవారం ఎంపీవో తానేదార్ గ్రామపంచాయతీ కార్యాలయంలో విచారణ జరిపి చెట్లునాటిన రోడ్డును పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జీపీలో రికార్డులు అన్ని ఉన్నాయని, నోటీసుబోర్డును, సిటిజన్ చార్ట్స్‌ను వారం రోజ్లు ఏర్పాటు చేయాలని సర్పంచ్‌కు, పంచాయతీ కార్యదర్శికి సూచించారు. అలాగే తానేదార్‌పల్లి గ్రామం నుంచి నమిలిగొండ వెళ్లే రోడ్డు అన్యాక్రాంతం అయినందున గ్రామస్తులతో సంతకాల సేకరణ చేసి స్థానిక తహసీల్దార్ దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు



## కాకతీయుల కట్టడాలను భావితరాలకు అందించాలి..

**-అద్భుత నిర్మాణాలు కాకతీయుల ఆలయాలు**

**-ముందు చూపుతోనే టౌన్‌ట్యాంక్ టెంపుల్ నిర్మాణాలను చేపట్టిన కాకతీయ రాజులు**

**-ఇంటాక్ కన్వీనర్ రిటైర్డ్ ప్రొఫెసర్ పాండురంగ రావు**

**-కాకతీయుల ఆలయాలపై విద్యార్తులకు అవగాహన**

*గణపురం, నవంబర్ 14, ప్రభాతవార్త*

కాకతీయుల కట్టడాలన్నీ అద్భుత ఆలయాలని ఇంటాక్ కన్వీనర్ రిటైర్డ్ ప్రొఫెసర్ పాండురంగ రావు అన్నారు. సోమవారం నెహ్రూ 133వ జయంతి వేడుకలను పురస్కరించుకొని గణపురం మండలకేంద్రంలో(ఇంటాక్) ఇండియన్ నేషనల్ ట్రస్ట్ ఫర్ ఆర్ట్ అండ్ కల్చరల్ హెరిటేజ్, వరల్డ్ హెరిటేజ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులతో పాటు మోడల్ కళశాల విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించారు. బస్టాండ్ నుండి కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవానీ సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ల వరకు ఈర్యాలీ కొనసాగింది. అనంతరం కోటగుళ్ల ప్రాంగణంలో విద్యార్తులకు కాకతీయుల కట్టడాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కన్వీనర్ పాండురంగా రావు కో-కన్వీనర్ దేవప్రసాద్‌లు విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. కాకతీయులు ఎంతో ముందు చూపుతోనే టౌన్‌ట్యాంక్ టెంపుల్ నిర్మాణాలు చేపట్టి భావితరాలకు ఎంతోమేలు చేశారన్నారు. రామప్ప కోటగుళ్ల దేవాలయాల సముదాయాలు ఒకేలా ఉన్నప్పటికీ కోటగుళ్లు కాకతీయ రాజుల పరిపాలన అనంతరం విధ్వంసానికి గురయ్యాయన్నారు. భావితరాలకు కోటగుళ్ల కట్టడాలను అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ప్రతి సంవత్సరం ఇంటాక్ ఆధ్వర్యంలో అక్టోబర్ 2, నవంబర్ 14న ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, అందులో భాగంగా సోమవారం కోటగుళ్ళలో కార్యక్రమం నిర్వహించామని తెలిపారు. ఈకార్యక్రమంలో పురవసాఉ్త శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ మల్లు నాయక్, ఇంటెక్ సభ్యులు శ్రీనివాస్, గుగులోతు మహేష్, కొక్కుల ప్రశాంత్, గణపురం ప్రభుత్వ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు కుమార స్వామి, ఉపాధ్యాయులు అంజద్ దేవేందర్, సదానందం, మోడల్ కళశాల ప్రిన్సిపల్ సుమన్ తదితరులు పాల్గొన్నారు.



## కళశాలలో ఘనంగా స్వయంపాలన దినోత్సవ వేడుకలు

*మల్హార్‌రావు, నవంబర్ 14, ప్రభాతవార్త*

మండలకేంద్రమైన తాడిచర్లలోని ప్రభుత్వ జూనియర్ కళశాలలో నెహ్రూ జయంతిని పురస్కరించుకొని సోమవారం స్వయం పాలన దినోత్సవాన్ని



జిల్లా నోడల్ అధికారి దేవరాజ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ఒకరోజు లెక్చరర్‌లుగా అభినయించిన విద్యారులందరూ ఆసక్తితో తోటి విద్యార్థులకు ఎంతో ఉత్సాహంగా పాఠాలు బోధించారు. ఈసందర్భంగా నోడల్ అధికారి దేవరాజ్ మాట్లాడు తూ.. కళశాలలో విద్యతో పాటు విద్యార్థుల నైపుణ్యాలను వెలికి తీసే అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈకార్యక్రమంలో కళశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కష్టపడి ఇష్టంగా చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలి..

**-అవోపా రాష్ట్ర కార్యదర్శి, కాటారం ఎంపిడిఓ ఆంజనేయులు**

**-చింతకాని పాఠశాలలో ఘనంగా నెహ్రూ జయంతి వేడుకలు**

*కాటారం, నవంబర్ 14, ప్రభాతవార్త*

విద్యార్థులు కష్టపడి ఇష్టంగా చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని అవోపా రాష్ట్ర కార్యదర్శి, కాటారం ఎంపిడిఓ పెద్ది ఆంజనేయులు అన్నారు. సోమవారం పండిట్ జవహర్ లాల్ నెహ్రూ పుట్టిన రోజు, బలాల దినోత్సవం సందర్భంగా కాటారం అవోపా ఆధ్వర్యంలో మండల పరిధిలోని చింతకాని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులే ఉపాధ్యాయులుగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు. పాఠశాల ప్రధా నోపాధ్యయుడు హట్కర్ దేవు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్య అతిధిగా అవోపా రాష్ట కార్యదర్శి, కాటారం ఎంపిడిఓ పెద్ద ఆంజ నేయులు హజరై మాట్లాడారు. విద్యార్థులు కష్టపడి ఇష్టంగా చదివి ఉన్నత స్థాయికి ఎదిగి కన్నవారి కలలను, ఉపాధ్యాయులకు మంచి పేరు తేవాలని తెలిపారు. విద్యార్థులు ఉనత్న స్థానానికి ఎదిగితే అందరి కన్నా ఎక్కువ సంతోష పడేది గురువులేనని చెప్పారు. కార్యక్రమం అనంతరం విద్యార్థులకు చాక్లెట్స్, బిస్కట్లు అందజేశారు. ఈకార్యక్రమంలో అవోపా కాటారం ప్రధాన కార్యదర్శి చిట్టూరి రవీందర్, కోశాధికారి దారం నగేష్ కుమార్, అల్లాడి కిరన్, బాలచందర్, దారం వెంకటేశ్వర్లు, ఉన్నత పాఠశాల ప్రధా నోపాధ్యాయురాలు బాసాని రజిత, ఉపాధ్యాయులు రజిత, శ్రావణి పాల్గొన్నారు.




## నేటి బాలలే భవిష్యత్ సమాజ రక్షకులు..

**-సిఆర్‌పిఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ కోమల్ ప్రీత్ కౌర్**

**-ఆదర్శలో వేడుకగా బాలల దినోత్సవం**

*కాటారం, నవంబర్ 14, ప్రభాతవార్త*

విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచే క్రమశిక్షణతో కూడిన విద్యతో ఉత్తమ పౌరులుగా మారి భవిష్యత్ సమాజ రక్షణకు దోహదపడలని సిఆర్‌పిఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ కోమల్ ప్రీత్ కౌర్ అన్నారు. మండలకేంద్రంలోని



ఆదర్శ హైస్కూల్‌లో బాలల దినోత్సవ వేడుకలను సోమవారం వైభవంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన ఆమె ముందుగా జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బాలల దినోత్సవ విశిష్టతను వివరించారు. విద్యార్తులకు పలు అంశాల్లో నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ..జీవితంలో అద్భుతమైనది, మళ్లీ తిరిగి రానిది బాల్యమని, నేటి బాలలే రేపటి పౌరులు అని అన్నారు. బాలల చేతిలోనే ఈదేశ భవిష్యత్తు ఉందని, బాలల విద్యపై అధిక శ్రద్ధ చూపి భవిష్యత్‌లో ఉన్నతంగా రాణించాలని ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈకార్యక్రమంలో ఆదర్శ హైస్కూల్ ఛైర్మన్ జనగామ కరుణాకర్ రావు, కరస్పాండెంట్ కార్తీక్ రావు, ప్రిన్సిపల్ కృషిత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## క్రీడారత్న అవార్డు అందుకున్న ఎండి రబ్బాని

**-మండల ప్రజల ప్రశంసల జల్లు**

*చిట్యాల, నవంబర్ 14, ప్రభాతవార్త*

మండలంలోని చల్లగరిగ గ్రామానికి చెందిన కబడ్డీ క్రీడాకారుడు ఎండి రబ్బాని క్రీడారత్న అవార్డును అందుకున్నారు. బహుజన సాహితీ అకాడమీ ఆధ్వర్యంలో న్యూఢిల్లీలో అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమం జరిగింది. 29రాష్ట్రాలు ప్రతానిధ్యం వహించిన క్రీడాకారులలో ఎండి రబ్బానికి అవార్డు లభించడం విశేషం. క్రీడారత్న అవార్డును కర్ణాటక ఎంపి హనుమంతయ్య, ఎమ్మెల్యే విశ్వజిత్ రవి, చారిటీ అధ్యక్షుడు రాధాకృష్ణ చేతుల మీదుగా అవార్డు స్వీకరించినట్లు రబ్బాని తెలిపారు. ఈసందర్భంగా క్రీడాకారుడు రబ్బానిని మండల ప్రజలు ప్రశంసలతో ముంచెత్తారు.



## కాటారం వార్త

## ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

**-చల్లగరిగలో స్వయం పరిపాలన దినోత్సవం**

*చిట్యాల, నవంబర్ 14, ప్రభాతవార్త*

మండలంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో, అంగన్‌వాడీ కేంద్రాలలో బాలల దినోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. చల్లగరిగ గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో స్వయం పరిపాలన



దినోత్సవాన్ని నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి పాఠ్యంశాలను బోధించి ఆకట్టుకున్నారు. అనంతరం ఉత్తమ బోధన కనబరిచిన విద్యార్థులకు బహుమతలును అందజేసినట్లు ఎంఈఓ రఘుపతి తెలిపారు. చిట్యాల అంగన్‌వాడీ 2, అందుకుతండా గ్రామ శివారు ఒంటిప్ప తండ అంగన్‌వాడీ కేంద్రాలలో బాలల దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈసందర్భంగా పిల్లలకు అన్నప్రాసన చేసినట్లు సర్పంచ్ భాస్కర్ తెలిపారు. అనంతరం నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో చిట్యాల సర్పంచ్ ఆకుల రవీందర్, అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు పుల్ల మల్లయ్య, అంగన్‌వాడీ టీచర్లు భాగ్యలక్ష్మి, రజిత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సూరారంలో పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

*మహదేవపూర్, నవంబర్ 14, ప్రభాతవార్త*

మండలంలోని సూరారం గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో 1970నుండి 200సంవత్సరం వరకు 30సంవత్సరాల పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం ఘనంగా నిర్వహించుకున్నారు. గురువులందరికీ కోలాట నృత్యాలతో గౌరవంగా స్వాగతం పలికారు. గురువులందరినీ ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో 1998 ఎస్సెస్సీ బ్యాచ్‌కు చెంఇన చల్ల సునీత గురువుల గురించి రచించిన బుర్ర కథని 1993 ఎస్సెస్సీ బ్యాచ్‌కు చెందిన చల్ల ఒదేలు, ముల్కల్ల సంపత్ రెడ్డి, చల్ల రమేష్ రెడ్డిలు ప్రదర్శించారు. ఈప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. బుర్ర కథను డా.తిరుపతి రెడ్డి, మంత్రి కొప్పుల ఈశ్వర్ పిఏ ఆకుల సురేష్, మురికి చిన్న సత్యం, పెద్ద సత్యం, చిన్నోల్ల రాంరెడ్డి, జయాకర్, రాఘవాచారి, గురువుల కోరిక మేరకు 2వ సారి బుర్ర కథను ప్రదర్శించినట్లు తెలిపారు. అనంతరం చల్ల సునీత రచించిన గురువు గారి గొప్పతనం అనే పాటని అర్చన బృందం ఆలపించారు. అనంతరం అర్చన బృందాన్ని, బుర్ర కథ కళాకారులను రచయిత్రి చల్ల సునీతను ఘనంగా సన్మానించారు.



# జయశంకర్ వార్త



భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## బాలల దినోత్సవం వేడుకలు.

మొగుళ్ళపల్లి, నవంబర్ 14, ప్రభాతవార్త

మొగుళ్ళపల్లి మండలంలోని ఆకినపల్లి గ్రామమంలోని అగన్‌వాడీ సెంటర్



1లోసర్పంచ్ గారి అధ్వర్యంలో బాలల దినోత్సవం జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ మెట్టు వన్నమల కేశవులు పాల్గొన్నారు. ఎంఎన్ఎంలు, ఆశలు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## భూపాలపల్లిలో సహకార వారోత్సవాలు

భూపాలపల్లి, నవంబర్ 14, ప్రభాతవార్త

అఖిల భారత సహకార వారోత్సవలను పురస్కరించుకొని భూపాలపల్లి



మండలం జంగేడు పిఏసిఎస్ కార్యాలయ ఆవరణలో అద్యక్షుడు మేకల సంపత్ సహకార జండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్‌లు బెడ్డల పోచయ్య, పులి వేణుగోపాల్, దుగ్యాల సంపత్, నాయకులు తాటి అశోక్, పెద్దిరెడ్డి జనార్ధన్‌రెడ్డి, బడితెల వెంకటస్వామి, గంధం రమేష్, సిబ్బంది మారాటి బిక్షపతి, మద్రిరాములు, కొత్తపల్లి మొగిలి పాల్గొన్నారు.

## ఎస్టీ హాస్టల్ తరలించేవరకు పోరాటం

భూపాలపల్లి, నవంబర్ 14, ప్రభాతవార్త

భూపాలపల్లి పట్టణంలోని స్ధానిక ఎస్టీ బాలుర కళాశాల హాస్టల్‌ను మరోక భవనంకు తరలించే వరకు తమ పోరాటం ఆగదని ఏఐఎస్ఎఫ్ ఆద్వర్యంలో జిల్లా కేంద్రంలో సోమవారం పాదయాత్ర చేపట్టారు. పట్టణంలోని హనుమాన్ దేవాలయం నుండి పాదయాత్ర చేపట్టగా పోలీసులు ఏఐఎస్ఎఫ్ నాయకులను అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా సొతుకు ప్రవీణ్ మాట్లాడుతూ ఎంఎల్ఏ నిర్లక్ష్యం వలన హాస్టల్ విద్యార్ధులకు శాపంగా మారిందని 40 మందికి సరిపడే హాస్టల్‌లో 100 మందిని చేర్చటం వలన విద్యార్ధులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంఎల్ఏ ఒక్క రోజు కూడా హాస్టల్స్‌ను తనిఖీ చేయలేదని, ఈ క్రమంలో విద్యార్ధుల సమస్యలు ఎలా పరిష్కారం చేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రేణికుంట్ల ప్రవీణ్, నేరేళ్ల జోసప్,పోతుల పవన్, చందు, మహేందర్, సందీప్, శ్రీకాంత్, పవన్ తదితరులు పాల్గొన్నారు.




## తెలంగాణ ప్రభుత్వం గ్రంధాలయ అభ్యున్నతికి ప్రాధాన్యం

భూపాలపల్లి, నవంబర్ 14, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం ప్రభుత్వం గ్రందాలయాల అభివృద్ధి కోసం విశేషంగా కృషి చేస్తుందని భూపాలపల్లి ఎంఎల్ఏ గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని మైనార్టీ కళాశాలలో 55వ జాతీయ గ్రంధాలయ వారోత్సవాలను పురస్కరించుకొని చైర్మన్ బుర్ర రమేష్ అద్యక్షతన నిర్వహించిన కార్యక్రమంకు ఎంఎల్ఏ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈసందర్భంగా పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ, సరస్వతిదేవి చిత్రపటానికి పూలమాల వేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమంను ప్రారంభించారు. అనంతరం ఎంఎల్ఏ మాట్లాడుతూ ఈ నెల 20వ తేదీ వరకు గ్రంధాలయ వారోత్సవాలను పురస్కరించుకొని చేపట్టే కార్యక్రమంలో ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కొత్తగా జిల్లాలు ఏర్పడిన నాటి నుండి ప్రభుత్వం గ్రంధాలయాల అభివృద్ధి కోసం నిధులను విడుదల చేయటంతో పాటు మౌళిక సదూపాయాల కల్పనకు కృషి చేస్తుందని అన్నారు. భూపాలపల్లి జిల్లా కేంద్రంలో గ్రంధాలయ భవన నిర్మాణం కోసం నిధులను కేటాయించగా త్వరలో అందుబాటులోకి వస్తుందని అన్నారు. ప్రతి వ్యక్తి పుస్తక పఠనం చేయాలని, జిఎంఆర్ఎం ఆద్వర్యంలో అనేక సంక్షేమ, సామాజిక కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ సెగ్గెం వెంకటరాణి, వైస్ చైర్మన్ కొత్త హరిబాబు, నాయకులు రఘోత్తంరెడ్డి, రఘుపతిరావు, మేకల సంపత కుమార్, బిబి చారి, రేణుక, ఎండి ఖరీం, మేకల రజిత, పాల్గొన్నారు.



## మృత కుటుంబానికి ఆర్ధిక సహాయం

భూపాలపల్లి, నవంబర్ 14, ప్రభాతవార్త

భూపాలపల్లి పట్టణంలో సోమవారం కూరపాటి రాజయ్య అకాలమరణం చెందగా పద్మశాలీ పరపతి సంఘం కృష్ణకాలనీ ఆద్వర్యంలో వారి కుటుంబానికి ఆర్ధిక సహాయంను అందజేశారు. ఈ సందర్భంగా మృత



కుటుంబానికి రూ. 30 వేల ఆర్ధిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పద్మశాలీ సంఘం నాయకులు ఎలగొండ రాజేంద్రప్రసాద్, షేర్ కుమారస్వామి, భీమనాదుని సత్యనారాయణ, కుసుమ క్రిష్ణమోహన్, దాసరి సుదర్శన్, అడ్డగట్ల శ్రీధర్, కూరపాటి సంపత్, వంగర శ్రీనివాస్, రామలక్ష్మణ్ తదితరులు పాల్గోని మృత కుటుబానికి ప్రగాడ సానుభూతిని ప్రకటించారు.

## జిల్లా ఉపాధ్యక్షుడుగా కిషన్‌ప్రసాద్

భూపాలపల్లి, నవంబర్ 14, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షుడగా కూచన కిషన్ ప్రసాద్ నియామకం అయ్యారు. భూపాలపల్లి పట్టణంలోని సుభాస్‌కాలనీకి చెందిన కిషన్ ప్రసాద్‌ను జిల్లా ఉపాధ్యక్షుడుగా నియమించగా సోమవారం పదవీ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అద్యక్షుడు వంగర శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి రామక్రిష్ణ, కోశాధికారి బి రమేష్, గౌరవ అద్యక్షుడు తౌటం ప్రభాకర్, శరత్, నవీన్, సదానందం, రాములు, గణేష్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



## దుకాణదారులు ట్రేడ్ లైసెన్స్ ఫీజులు తగ్గించాలి

భూపాలపల్లి, నవంబర్ 14, ప్రభాతవార్త

భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలో ఉన్న మెయిన్ రోడ్డులో ఉన్న షాపుల మొక్క ట్రేడ్ లైసెన్స్ ఫీజులను తగ్గించాలని ఏఐటియుసి జిల్లా




కార్యదర్శి క్యాతరాజు సతీష్ డిమాండ్ చేశారు. సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో ఒక్కోక్క షాపుకు 1000-2000 వరకు ఫీజులను వసూలు చేసిన అధికారులు నూతనంగా వచ్చిన జీవో ప్రకారం ఒక్కో షాపుకు 40 నుండి 50 వేల వరకు కట్టాల్సి వస్తుందని అన్నారు. ఇంత పెద్ద మొత్త ంలో వసూలు చేయటం వలన ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కొత్తగా వచ్చిన జీవోను వెంటనే ఉపసంహరించుకోవాలని కోరారు.

## సింగరేణి పాఠశాలలో బాలల దినోత్సవం

భూపాలపల్లి, నవంబర్ 14, ప్రభాతవార్త

భూపాలపల్లి పట్టణంలోని సింగరేణి ఉన్నత పాఠశాల ఆవరణలో బాలల



దినోత్సవాలను పురస్కరించుకొని కార్యక్రమం నిర్వహించగా ఏరియా జనరల్ మేనేజర్ బల్లారి శ్రీనివాసరావు ముఖ్య అతిధిగా హాజరై నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్ధులు నిర్వహించిన ఆటల పోటీలు పలువురి ఆకట్టుకోగా జీఎం బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంకు అధికార ప్రతినిధి అజ్మీర తుకారాం అద్యక్షత వహించగా పాఠశాల హెచ్ఎం రవితేజ, పుష్పలత, శైలజ, స్వాతి, మమత, రాజకోమురయ్య, స్వామి పాల్గొన్నారు.

## మృత కుటుంబానికి ఆర్ధిక సహాయం

భూపాలపల్లి, నవంబర్ 14, ప్రభాతవార్త

భూపాలపల్లి మండలం కొంపల్లి గ్రామంకు చెందిన వంగ నర్సమ్మ మృతి చెందగా వారి కుటుంబ సభ్యులకు పద్మశాలీ పరపతి సంఘం ఆద్వర్యంలో ఆర్ధిక సహాయం అందజేశారు. కొంపల్లి గ్రామంకు చెందిన వంగ కొంరయ్య, ఐలయ్య, లింగమూర్తి తల్లి నర్సమ్మ మృతి చెందగా సంఘం నాయకులు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి కొలిపాక ప్రసాద్, కోశాధికారి వెల ండి శ్రీహరి, వంగ తిరుపతి, వేముల రవి, ఆనందం, రవి, వంగకుమార్, వంగ నర్సయ్య, తూముల శ్రీనివాస్, రాంబాబు, నాగుల రవీందర్, తౌటం రవి, కుడికాల సత్యం, కుసుమ సత్యం తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఆర్ డిజిలో బాలల దినోత్సవం

భూపాలపల్లి, నవంబర్ 14, ప్రభాతవార్త

భూపాలపల్లి పట్టణంలోని ఎస్ఆర్ డిజి పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంకు ముఖ్య అతిధిగా ప్రిన్సిపాల్ దిడ్డి సంజయ్‌కుమార్ హాజరు కాగా జవహర్‌లాల్ నెహ్రూ చిత్ర పటంకు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్ధులు చేపట్టిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకోగా విద్యార్ధుల తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

*కురవి, నవంబర్ 14, ప్రభాతవార్త:*

మండల కేంద్రంతో పాటు మండలంలోని సూదనపల్లి, రాజోలులో బాలల దినోత్సవాలు పురస్కరించుకొని విద్యార్థులే ఉపాధ్యాయులై తోటి విద్యార్థులకు విద్యాబోధన చేసి బాలల దినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని సిద్ధార్థ హైస్కూల్ నందు 30 మంది విద్యార్థులు టీచర్లుగా మారి విద్యార్థులు విద్యాబోధన చేశారు. అదేవిధంగా సూదనపల్లిలో ప్రధానోపాధ్యాయులుగా మేకల చందన, పిఈటీ రోహిత్, సుప్రియ, పూజ, రుచిత, నాదేష్, మహేశ్వరి, భార్గవి, తేజశ్విని, భవితశ్రీ తదితరులు ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. అదేవిధంగా రాజోలులో బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆత్మ కమిటీ చైర్మన్ తోట లాలయ్య మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు వ్యక్తిత్వ వికాస పోటీలలో పాల్గొని ప్రతిభను చాటుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అల్వాల కార్తీక్, ఉమారాణి, జ్యోతి, లావణ్య, నవ్య, రేణుక, సుశ్మిత, రాజోలు గ్రామ సర్పంచ్ ఎస్‌కె మస్తాన్, ఆయా పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభం

**- నిత్యం గ్రంథాలయానికి వచ్చి విజ్ఞానం పెంచుకోవాలి**

**- ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్**

*మహబూబాబాద్ రూరల్, నవంబర్ 14, ప్రభాతవార్త:*

సమాజంలో ప్రతి విద్యార్థి చదువుతో పాటు గ్రంథాలయాలకు వచ్చి తమ మేధా శక్తిని, విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని జవహర్ లాల్ నెహ్రూ జిల్లా గ్రంథాలయంలో డా॥ ఎస్ఆర్ రంగనాధన్ చిత్రపటానికి పూల మాల వేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నిత్యం విద్యార్థులు గ్రంథాలయానికి వచ్చి తమ నైపుణ్యతను పెంపొందించుకోవాలని దేశాభివృద్ధికి తోడ్పాడునందించి ప్రతి ఒక్కరికి చేయూతనివ్వాలన్నారు. విద్యార్థులు కష్టపడి ఇష్టంగా చదువుకొని గొప్పవాళ్లు కావాలని చదువు ఏ ఒక్కరి సొత్తు కాదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపుడి నవీన్ రావు, వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ సుదగాని మురళి, గ్రంథాలయ సంస్థ కార్యదర్శి టి. శ్రీలత, పాలకమండలి సభ్యులు పెద్ది సైదులు, నిమ్మల శ్రీనివాస్, బజ్జూరి ఉమ, తేళ్ల శ్రీనివాస్, అశోక్, సురేందర్, లైబ్రేరియన్ జి. విజేందర్, సిహెచ్ రవి, రుద్రారపు వీరేందర్, రూప్‌సింగ్ నారాయణ, తదితరులు పాల్గొన్నారు.




## ఆ నేతకు అధికారం చేతిలో ఉంది

**- వికలాంగుడి ఇంటి స్థలం కబ్జా**

**- కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన భూబాధితుడు**

*మహబూబాబాద్, నవంబర్ 14, ప్రభాతవార్త:*

గత కొన్ని సంవత్సరాల క్రితం మహబూబాబాద్ మేజర్ గ్రామ పంచాయితీగా ఉన్న సమయంలో జూనియర్ అసిస్టెంటుగా విధులు నిర్వహించిన దూదికట్ల జగన్మోహనాచారికి గ్రామ పంచాయితీకి సంబంధించిన ప్రభుత్వ గ్రీన్ ల్యాండ్ సర్వే నెం.84, 85లో అప్పటి పాలక మండి తీర్మాణం చేసి 2006లో ఉమ్మడి వరంగల్ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు 2003న జిల్లా కేంద్రంలోని శిఖార్‌ఖాన్ గడ్డ ప్రాంతంలో ఉన్న భూమిని వికలాంగుడనే కారణంతో అధికారులు ఇవ్వడం జరిగింది. అయితే కొంత ఆర్థిక పరిస్థితులు అతనికి సహకరించకపోగా అదే సమయంలో అతని కుటుంబ సభ్యులలో అల్లుడు మృతి చెందడం జరిగింది. ఆ కారణంగా అప్పటి గ్రామ పంచాయితీ పాలకమండలి తను వికలాంగుడునని ఇచ్చిన భూమిలో ఇల్లు నిర్మించుకోలేకపోయానని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడు అధికార పార్టీకి చెందిన ఓ ప్రజా ప్రతినిధి అధికారం చేతిలో ఉందని తమ కుటుంబాన్ని భయభ్రాంతులకు గురి చేస్తూ తనకు ఇచ్చిన గ్రీన్‌ల్యాండ్ భూమిలో అక్రమంగా ప్రహరీ గోడ నిర్మాణం చేపట్టారు. అందుకే సోమ వారం ప్రజావాణిలో జిల్లా కలెక్టర్‌కు విన్నవించుకున్నానని అధికారులు స్పం దించి తనకు కేటాయించిన భూమి తనకు ఇప్పించాలని భూబాధితుడు వేడుకున్నాడు.





## దివ్యాంగులకు దివ్యాంగుల బంధు ప్రకటించాలి

*కురవి, నవంబర్ 14, ప్రభాతవార్త:*

రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగులకు దివ్యాంగుల బంధు ప్రకటించాలని కోరుతూ మండల కేంద్రంలో తహశీల్దారు కార్యాలయం ముందు సోమవారం దివ్యాంగులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవస్థాన సెంటర్ నుండి తహశీల్దారు కార్యాలయం వరకు దివ్యాంగుల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి తహశీల్దారు కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం తహశీల్దారు ఇమ్మాన్యుయల్‌కు ఎన్పీఆర్డి జిల్లా ప్రధాన కార్యదర్శి సయ్యద్ ఖాజా వినతిపత్రం అందించి ఆయన మాట్డాఉతూ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాల్లో దివ్యాంగులకు డబుల్ బెడ్‌రూం ఇళ్లు, 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు బిల్లు అంత్యోదయ కార్డులు, కొత్త రేషన్ కార్డులు, దివ్యాంగులకు దివ్యాంగుల బంధు 10 లక్షల అందచేయాలని డిమాండు చేశారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షులు రడం గౌరమ్మ, తుడుం ప్రశాంత్, నీలం నరేష్, తుడుం సుజాత, కొండబత్తుల అరవింద్, ముత్తినేని సీతారామయ్య, కర్నాటి మల్లికార్జున్, దుస్స వీరభద్రం, షేక్ నజీర్, ఉప్పలయ్య, మణెమ్మ, కందిపాటి ఉమేష్, తదితరులు పాల్గొన్నారు.




## వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి

*గార్ల, నవంబర్14 ప్రభాతవార్త:*

మండల పరిధి మద్దివంచ గ్రామంలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసి రైతులు పండించిన పంటలను ప్రభుత్వమే కొనుగోలు చేయాలని మద్దివంచ గ్రామపంచాయితీ సర్పంచ్ కుషిని బాబురావు డిమాండ్ చేశారు. ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కోరుతు సోమవారం రైతులతో కలిసి తహశీల్దార్ రాముకు వినతి పత్రం అందించి కోరారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు ఆరుగాలం కష్టపడి పండించి ధాన్యంను మండల కేంద్రంలోని ధాన్యం కొనుగోలు కేంద్రానికి వ్యయప్రయాసాలతో కూడుకున్నదని, ధాన్యం అమ్మకాలు చేయడం పెద్దసమస్యగా మారిందని, ప్రతియేటా అనేక ఇబ్బందులను ఎదుర్కోంటున్నామని రైతులు వాపోయారు. రైతుల ఇబ్బందులను ఆలోచించి గ్రామంలోనే కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసి ధాన్యం కొనుగోలు చేసి రైతుల బాధలను తీర్చాలని కోరారు. ఈకార్యక్రమంలో గౌనిభద్రయ్య, కట్టెబోయిన భిక్షమయ్య, గౌనిమల్లేషం, సుధాకర్, రమణ, తదితరులున్నారు.

మహబూబాబాద్ వార్త
మహబూబాబాద్, తొర్రూరు

## అంతరాష్ట్ర దొంగల ముఠా అరెస్టు

**- 16 తులాల బంగారం, 20 తులాల వెండి, 3 సెల్‌ఫోన్లు స్వాధీనం**

**- జిల్లా ఎస్పీ శరత్‌చంద్ర పవార్**

*మహబూబాబాద్, నవంబర్ 14, ప్రభాతవార్త:*

గత కొన్ని సంవత్సరాలుగా రాష్ట్రంలో, ఇతర రాష్ట్రాలలో దొంగతనాలకు పాల్పడుతున్న ముగ్గురు అంతరాష్ట్ర దొంగల ముఠాను అరెస్టు చేసి వారి వద్ద నుండి 16 తులాల బంగారం, 20 తులాల వెండి, 3 సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకోవడం జరిగిందని జిల్లా ఎస్పీ శరత్‌చంద్ర పవార్ తెలిపారు. సోమవారం జిల్లా కేంద్రంలోని పట్టణ పోలీస్ స్టేషన్ ఆవరణలో దొంగల ముఠాను అరెస్టు చూపుతూ అనంతరం ఎస్పీ మాట్లాడుతూ గతంలోనే జిల్లాలో డోర్నకల్ పోలీస్ స్టేషన్‌తో పాటు మహబూబాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పశ్చిమ గోదావరి జిల్లా ఏలూరు ప్రాంతానికి చెందిన షేక్ మోహినుద్దీన్ అలీ, హైద్రాబాద్‌లోని సాగర్ కాలనీకి చెందిన అడప ఆనంద్ కుమార్, కృష్ణా జిల్లా మోపిదేవి మండల ప్రాంతానికి చెందిన గుర్రం దుర్గ ఈ ముగ్గురు గత 15 సం॥లుగా రాజమండ్రి, తణుకు, ఏలూరు, తాడేపల్లిగూడెం, హైద్రాబాద్, పంజాగుట్ట, భద్రాచలం, గుంటూరు, సామర్ల కోట ప్రాంతాలలో సుమారు 30కి పైగా దొంగతనాలు చేసి పోలీసులకు పట్టుబడి పలుమార్లు జైలుకు వెళ్లి బైలుపై వచ్చారన్నారు. అయినప్పటికీ వీరిలో ఎలాంటి మార్పు రాకపోగా మరల జిల్లాలో డోర్నకల్, మహబూబాబాద్ ప్రాంతంలో దొంగతనాలకు పాల్పడుతుండగా సిసిఎస్ సిఐ జి. మోహన్, డోర్నకల్ సిఐ వెంకటరత్నం, ఎస్సైలు కె. శివ, శ్యాంసుందర్, పోలీసు సిబ్బంది ముగ్గురుని అదుపులోకి తీసుకొని అరెస్టు చేయడం జరిగిందని తెలిపారు. వీరిని చాకచక్యంగా పట్టుకున్న పోలీసు సిబ్బందిని అభినందించి రివార్డులు అందచేశారు.



## దేశ తొలి వెలుగు మాజీ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ

**- మాజీ జెడ్పీటీసి జిన్నారెడ్డి వెంకటేశ్వర్లు**

*మహబూబాబాద్ నెహ్రూసెంటర్, నవంబర్ 14, ప్రభాతవార్త:*

దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత తొలి ప్రధానిగా జవహర్ లాల్ నెహ్రూ ఎన్నికై దేశాభివృద్ధి కోసం ఎంతో కృషి చేసిన గొప్ప వ్యక్తి అని మాజీ జెడ్పీటీసి జిన్నారెడ్డి వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని నెహ్రూ సెంటర్‌లో ఉన్న నెహ్రూ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పూల మాల వేసి జయంతి వేడుకలను నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బాలల హక్కుల కోసం నిరంతరం శ్రమించిన మహానుభావుడని ఈ దేశంలో ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చిన వ్యక్తి జవహర్ లాల్ నెహ్రూ అని దేశ ప్రజలంతా ఆనందంగా ఉంటూ సంక్షేమ పథకాలు అందాలంటే కాంగ్రెస్ పార్టీ ద్వారానే సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డా॥ భూక్యా మురళీ నాయక్, గుగులోతు వెంకట్ నాయక్, నీరుటి లక్ష్మీ నారాయణ, వార్డు కౌన్సిలర్ భూక్యా శ్రీనివాస్, చలమల్ల నారాయణ, ఎండి అరుణ్, సురుగు రంగయ్య, ప్రసాద్ నాయక్, మీసాల సురేష్, తదితరులు పాల్గొన్నారు.



## ఆవిర్భావ దినోత్సవంను విజయవంతం చేయండి

**నెల్లికుదురు,నవంబర్ 14,ప్రభాతవార్త**

నవంబర్ 21న తెలంగాణ ముదిరాజ్ మహాసభ విజయవంతం చేయడానికి,ప్రతి పల్లెలో ముదిరాజ్ జెండా రెపరెపలాడాలని తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర కార్యదర్శి నీలం దుర్గేష్ పిలుపు నిచ్చారు.సోమవారం మండల కేంద్రంలోని విశ్రాంతి భవనంలో తెలంగాణ ముదిరాజ్ ఆవిర్భావ(ప్రపంచ మత్స్యకారుల) దినోత్సవం గోడపత్రికను జిల్లా అధ్యక్షులు చిల్లా సహాదేవ్,మండల అధ్యక్షులు కుక్కల ఐలయ్యతోపాటు పలువురు సొసైటీ బాద్యులు,సంఘం సభ్యులతో కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ...ముదిరాజ్ కార్పోరేషన్ ఏర్పాటుకు రూ.1వెయ్యి కోట్ల కేటాయించాలన్నారు.రాష్ట్రంలో అన్ని జిల్లాల్లో ఉన్న పిషరీస్ సొసైటీ ఎన్నికలు పూర్తి చేసి,తెలంగాన రాష్ట్ర పిషరీస్ ఫెడరేషన్ ఎన్నికలు పూర్తి చేయాలన్నారు.సంఘం ఆవిరాభవం నుండి మత్స్యకారుల సంక్షేమమే లక్ష్యంగా ముదిరాజ్‌ల జీవితాల్లో గుణనీయమైన మార్పులు తీసుకొచ్చిన ఏకైక సంఘం తెలంగాణ ముదిరాజ్‌ల జీవితాల్లో మార్పులు తీసుకొచ్చిన ఏకైక సంఘం ముదిరాజ్ మహాసభ మాత్రమే అన్నారు.తెలంగాణ రాష్ట్ర సాధనలో అమరుడైన పోలీస్ కృష్ణయ్య జయంతి,వర్ధంతి వేడుకను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు.ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం సందర్భంగా గ్రామగ్రామాన జెండాలు ఎగురవేస్తూ సంబరాలతో ర్యాలీలు నిర్వహించాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి గువ్వ శ్రీనివాస్,గ్రామశాఖ అధ్యక్షులు జెలక వీరయ్య,ఆవుల వెంకట్రాం నర్సయ్య,మాజీ మండల అధ్యక్షులు నారబోయిన మల్లయ్య,తోట యాకయ్య,ఆవుల వెంకన్న,కోల సోమయ్య,బాదం ఉప్పలయ్య,బత్తిని వెంకన్న,మల్లయ్య,కోల ముత్తయ్య,కోల నర్సయ్య,పాపయ్య,కళాదర్,ఇండ్ల శ్రీను,యాకయ్య,సుధాకర్,యాదగిరి,ఇండ్ల అనీల్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా బాలల దినోత్సవం

**నెల్లికుదురు,నవంబర్ 14,ప్రభాతవార్త**

మండలంలోని మేచారాజుపెల్లి ఉన్నత పాఠశాలలో ఎచ్ఎం శాగంటి స్వామి ఆధ్వర్యంలో స్థానిక ఎంపిపి ఎర్రబెల్లి మాదవినవీన్‌రావు,సర్పంచ్ వెలిశాల లక్ష్మి ముఖ్య అతిధులుగా విచ్చేయ్యగా సోమవారం ఘనంగా బాలల దినోత్సవంను నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ...జీవతంతో ప్రతి ఒకరు అనుభవించే బాల్యం భగవంతుడు ఇచ్చిన వరంలాంటిదన్నారు.అభం,శుభం తెలియని పసిపిల్లల మనస్సులు అప్పుడే పరిమళించిన పువ్వులు అందకు సూచికంగా ప్రతి సంవత్సరం భారత మాజీ ప్రధాని సవహార్‌లాల్ నెహ్రూ పుట్టినరోజును పురష్కరించుకుని బాలల దినోత్సవం జరుపుకోవడం అనవాయితీగా వస్తుందన్నారు.కార్యక్రమంలో బాగంగా ఫారేమ్రటివ్,సమ్మెటివ్ పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనపరిచ్చన విద్యార్థులకు ముఖ్య అతిధులతోపాటుగా ఎచ్ఎం చేతుల మీదుగా ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎంసీ చైర్మెన్ దినేష్,కిరణ్,కూరపాటి వెంకటేశ్వర్లు,పిఎస్ ఎచ్ఎం సంపత్‌రావులతోపాటు పాఠశాల అద్యాపకులు,సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




## సాదాసీదాగా మండల సర్వసభ్య సమావేశం

**పెద్దవంగర,నవంబర్ 14,ప్రభాతవార్త**

మండలంలోని అభివృద్ధి పనులపై సమీక్షించేందుకు మూడు నెలలకు ఒకసారి మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తూ ఉంటారు.ఈ క్రమంలోనే సోమవారం యంపిపి ఈదురు రాజేశ్వరీఐలయ్య అధ్యక్షతన సర్వసభ్య సమావేశంలో తహాశీల్దార్,ఎంపిడివోలు గైహాజరాయ్యరు.యంపివో ,డిప్యూటి తహాశీల్దార్‌లతో సమావేశం కోనసాగించారు.అధికారులు తమ తమ శాఖల పరిధిలో జరిగిన ప్రగతి కార్యక్రమాలను వివరించారు.అనంతరం పలువురు ప్రజాప్రతినిధులు తమ తమ గ్రామాలలో నెలకొన్న సమస్యలను సభ దృష్టికి తీసుకువచ్చారు.ప్రధానంగా మిషన్ భగీరథ ద్వారా నీటి సరఫరా జరగక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని ప్రజాప్రతినిధులు సమావేశం దృష్టికి తీసుకువచ్చారు.మిషన్ భగీరథ ద్వారా గ్రామాల్లో సక్రమ నీటి సరఫరాకు చర్యలు తీసుకుంటామని సంబంధిత శాఖ అధికారి తెలిపారు.ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజాప్రతినిధులకు అధికారులు తెలపాలని కోరారు.అనంతరం ఆయా శాఖల అధికారులు సమాధానాలు చెప్పారు.సభ జరుగుతుండగా కోంతమంది ప్రజాప్రతినిధులు వెళ్లిపోవడంతో సమావేశం ముగిసింది.ఈ కార్యక్రమంలో జడ్పీటిసి శ్రీరాం జ్యోతిమ్మాయిసుధీర్‌బాబు,వైస్ ఎంపిపి కల్పనరాజు ,ఎంపివో పద్మ,దిప్యూటి తహాశీల్ధార్ రాజు,ఎంపిటిసిలు విజయ,యాదలక్ష్మి ,సబితవెంకన్న.శ్రీనివాస్,రవినాయక్,ఝాన్సీరవి,సర్పంచ్‌లు చింతల భాస్కర్,పంచాయితీ కార్యదర్శులు,వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**పెద్దవంగర,నవంబర్ 14,ప్రభాతవార్త**

మండల కేంద్రంలో సోమవారం ఐకేపి ద్వారా ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని జడ్పీటిసి శ్రీరాం జ్యోతిర్మాయి,మండల అభివృద్ధి కమిటి చైర్మన్ రామచంద్రయ్య శర్మలు ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు రైతులను ఉద్దేశించి మాట్లాడారు.గత ప్రభుత్వాల హాయంలో రైతులను పట్టించుకున్న పాపాన పోలేదని ఆరోపించారు.ముఖ్యమంత్రి కేసీఆర్ రైతుల కష్టాలను తెలంగాణ ఉద్యమ సమాయంలో స్వయంగా చూసి చలించిపోయారన్నారు.అందుకే నేడు రైతులను అన్నివిధాలుగా అదుకుంటున్నారన్నారు.అనంతరం మహారాజుల కాలానీలోని అంగాన్‌వాడి కేంద్రంలో బాలల దినోత్సవాన్ని పురస్కారించుకొని యువజన సంఘం ఆధ్వర్యంలో పిల్లలకు స్వీట్లు పంపిణి చేశారు.ఈ కార్యక్రమంలో ఎపియం నరేందర్,ఆపరేటర్ అనిల్, మండల ప్రధాన కార్యదర్శి సంజయ్,ఉప సర్పంచ్ రాము,ఎంపిటిసి శ్రీనివాస్,గ్రామ పార్టీ అధ్యక్షుడు లింగమూర్తి,మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు చిలుక భిక్షపతి,నాయకులు సంకరి అంజయ్య,యాకయ్య,సిద్ధు,మహేష్,ప్రవీణ్,సీసీలు పద్మ,కల్పన, మంగీ తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యేను పరమార్శించి తెరాస నాయకులు

**నర్సింహులపేట,నవంబర్ 14,ప్రభాతవార్త**

డోర్నకల్ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యానాయక్ ఇటీవల మోకాలు శస్త్ర చికిత్స చేయించుకుని హైద్రాబాద్‌లో విశ్రాంతి తీసుకోవడంతో మండలంలోని పడమటిగూడెంనకు చెందిన తురాస నాయకులు ఎమ్మెల్యేను పరమార్శించి,ఆరోగ్య పరిస్థితి తెల్సుకుని త్వరగా కోలుకోవాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎంపిటీసి పాతూరి అనంతరెడ్డి,గుగులోతు బాలాజీ నాయక్,జొన్నగడ్డ వెంకన్న,అక్కిరెడ్డి వెంకట్‌రెడ్డి,అనంతరెడ్డి,బాలాజీ,లింగయ్య,బాలు,యువ నాయకులు కుంబాల మహేందర్ తదితరులు పాల్గొన్నారు.



# తొర్రూరు వార్త

## ఘనంగా సహాకార దినోత్సవం

**నెల్లికుదురు,నవంబర్ 14,ప్రభాతవార్త**

మండలంలోని ఎర్రబెల్లిగూడెం సహాకార సొసైటీ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా 69వ అంతర్జాతీయ దినోత్సవం నిర్వహించారు,ఈ



కార్యక్రమానికి స్థానిక ఎంపిపి ఎర్రబెల్లి మాదవినవీన్‌రావు ముఖ్య అతిధిగా హాజరుకాగ,సొసైటీ చైర్మెన్ పొనుగోటి దేవేందర్‌రావు చేతుల మీదుగా సహాకార సంఘం జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ప్రతి సంవత్సరం జూలై నెలలో సహాకారం దినోత్సవం జరుపుకుంటామన్నారు.సహాకార ఉద్యమ అశయాలు,లక్ష్యాలను గురించి ప్రజల్లో చైతన్యం కలిగించడం సహాకార దినోత్సవం ముఖ్య ఉద్దేశ్యమన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపిటీసి ఫోరం మండల అధ్యక్షులు బత్తిని అనీల్‌గౌడ్,సంఘం డైరెక్టర్లు కొయ్యేడి వెంకటేశ్వర్లు,బిలావత్ బాలు,గుగులోతు శ్రీను,జెర్రిపోతుల వెంకటయ్య,సంఘం సిఈఓ పులి సుభాష్,సంఘం సిబ్బంది,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కేజీబీవి సమస్యలను పరిష్కారం చేయాలి

**తొర్రూరు, నవంబర్ 14, ప్రభాతవార్త:**

కేజీబీవి బోధన, బోధనేతర సిబ్బంది సమస్యలను పరిష్కారం చేయాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ మూడు దశల ఆందోళన



కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని జిల్లా కార్యదర్శి కొలుపుల శ్రీనివాస్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో కేజీబీవి సిబ్బందుల సమస్యలను పరిష్కరించాలని కేజీబీవి విద్యాలయాల ముందు నిరసన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సుప్రీం కోర్టు తీర్పును గౌరవిస్తూ సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని, కాంట్రాక్టు వ్యవస్థను రద్దు చేసి రెగ్యులర్ చేయాలని, విద్యార్థులకు ట్రంకు బ్యాగులు, బెడ్‌షీట్లు అందించాలని, సీనియార్టి ప్రకారం రెగ్యులర్ చేయాలని డిమాండు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఎస్ఓ శైలజ, రాజ సుకన్కయ, రమేష్, సంపత్, సోమేశ్వర్, ప్రవీణ్ కుమార్, మాధవి, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ ఎన్నిక

**చిన్నగూడూరు, నవంబర్ 14, ప్రభాతవార్త:**

డోర్నకల్ నియోజక వర్గంలోని కాంగ్రెస్ పార్టీ కంచుకోటను కాపాడుకునేందుకు ప్రతి కార్యకర్త నిరంతరం పనిచేయాలని జాటోత్ రాంచంద్రు నాయక్ అన్నారు. సోమవారం కాంగ్రెస్ పార్టీ మండల నూనత కమిటీని ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షునిగా రావుల రాంరెడ్డి, అధ్యక్షులుగా మారబోయిన వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శిగా పట్ల కిరణ్, ఉపాధ్యక్షునిగా నూకల రాజేందర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ భీక్యా నాయక్, సభ్యులను ఎన్నుకోవటం జరిగింది. అనంతరం నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు మాట్లాడుతూ మండలంలోని వివిధ గ్రామాలలో అందరి సహకారంతో పార్టీ

# కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే

*గూడూరు, నవంబర్ 14, ప్రభాతవార్త*

మండలంలోని నాయకపల్లి, అయోధ్యాపురం, గూడూరు గ్రామాలలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోతు శంకర్‌నాయక్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయా కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన సభల్లో ఆయన మాట్లాడుతూ గత పాలకులెవరూ రైతుల మేలు గురించి వారి సంక్షేమం గురించి పట్టించుకోలేదని, టిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సిఎం కేసిఆర్ నేతృత్వంలో అనేక రైతు సంక్షేమ కార్యక్రమాలు అమలు జరుగుతున్నాయని, గిట్టుబాటు ధరలు కల్పిస్తూ ప్రభుత్వమే నేరుగా రైతుల వ్యవసాయి ఉత్పత్తులను ఖరీదు చేస్తున్నదన్నారు. గిరిజనుల కొరకు రిజర్వేషన్ శాతాన్ని పెంచడమే కాకుండా గిరిజనబంధు అమలు చేసేందుకు సిద్ధమైన సిఎం కెసిఆర్‌లో సేవాలాల్‌మహరాజ్‌ను చూసుకుంటున్నావన్నారు. రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న దళితబంధు పథకాన్ని మొదటి దశను విజయవంతంగా పూర్తి చేసి ఇప్పుడు రెండవ దశను కూడా అమలు చేయబోతున్న క్రమంలో దళితులంతా సిఎం కెసిఆర్‌కు రుణపడి ఉండాలన్నారు. దళితబంధు కోసం దళితులెవరూ మధ్య దళారులకు డబ్బులు ఇవ్వవద్దని, అర్హులందరికీ ఈ పథకం అందుతుందని అన్నారు. డబ్బులు చేతులు మారినట్లు తెలిస్తే చట్టపరంగా చర్యలు తప్పవన్నారు. రాష్ట్రంలో 50 లక్షల మందికి ఆసరా పెన్షన్లు అందిస్తున్న ఘనత టిఆర్ఎస్ ప్రభుత్వానిదేనన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు అవసరమైన అన్ని సౌకర్యాలను నిర్వాహకులు అందుబాటులో ఉంచాలని, ఎలాంటి ఆరోపణలు వచ్చినా ఉపేక్షించేది లేదన్నారు. ఈ కార్యక్రమాల్లో టిఆర్ఎస్‌పార్టీ రాష్ట్ర నాయకుడు బీరవెల్లి భరత్‌కుమార్‌రెడ్డి, ఎంపిపి సుజాత, జెడ్పీటీసి సుచిత్ర, జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు కాసిం, వైస్‌ఎంపిపి వీరన్న, ఎంపిటిసిలు కిషన్, రాధిక, మండల కోఆప్షన్ సభ్యుడు రహీం, సర్పంచ్‌లు ముక్క లక్ష్మణ్‌రావు, శశిరేఖ, తులసిరాం, వెంకన్న, ఉప సర్పంచ్ సంపత్, తహసిల్దార్ అశోక్‌కుమార్, ఎంపిడిఓ విజయలక్ష్మి, ఎపిఎం రవీందర్, సిసిలు అయిలయ్య, రమేష్, టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు వేంకటకృష్ణారెడ్డితో పాటు పలువురు ఆ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

**ప్రచార సభలుగా ప్రారంభ సభలు...**

మండలంలో కొనుగోలు కేంద్రాల ప్రారంభోత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన సభలను టిఆర్ఎస్‌పార్టీ ప్రచార సభలుగా మార్చారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన అనంతరం నిర్వహించిన సభల్లో ఎమ్మెల్యే శంకర్‌నాయక్‌తో పాటు ఆ పార్టీ ప్రజాప్రతినిధులు ఎన్నికల ప్రచారసభలను తలపించే విధంగా మాట్లాడారు. బిజెపి, కాంగ్రెస్, తెలుగుదేశం పార్టీలను దుయ్యబడుతూనే వచ్చే ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి కెసిఆర్‌ను మళ్లీ ముఖ్యమంత్రిగా చూసుకోవాలన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి సంక్షేమ కార్యక్రమం ద్వారా లబ్ధిపొందుతున్న ప్రజలు బిజెపి, కాంగ్రెస్ పార్టీలకు ఓట్లు ఎలా వేస్తున్నారన్నారు. కొత్తగా ఏర్పడ్డ రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించాలన్న దురాలోచనతో కేంద్రంలోని బిజెపి ప్రయత్నిస్తున్నదని ఆరోపించిన ఎమ్మెల్యే బిజెపి నాయకుల్లారా ఖబర్దార్ అంటూ హెచ్చరించారు. ఇదిలా ఉండగా తమ గ్రామాలకు దళితబంధు, డబుల్‌బెడ్‌రూంలు మంజూరు చేస్తే టిఆర్ఎస్‌పార్టీకి మెజారిటీ ఓట్లు ఇస్తామని ఆయా గ్రామాల నాయకులు మాట్లాడడం గమనార్హం.



## ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

*గూడూరు/గంగారం/కేసముద్రం, నవంబర్ 14, ప్రభాతవార్త*

భారతదేశ తొలిప్రధాని దివంగత జవహర్‌లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా సోమవారం ప్రభుత్వ, ప్రైవేటు విద్యా సంస్థలలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయా విద్యాసంస్థలలో చాచా నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కొన్ని విద్యా



సంస్థలలో విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించారు. సమావేశాలు నిర్వహించి నెహ్రూ జీవిత చరిత్రను వివరించారు. ప్రధానిగా ఆయన దేశానికి అందించిన సేవలను కొనియాడారు. పిల్లల పట్ల ఆయన చూపిన మక్కువను గుర్తు చేసుకున్నారు. గూడూరు మండలంలోని మచ్చర్ల, పొనుగోడు, గంగారం మండలంలోని రేపల్లెవాడ పాఠశాలల్లో, కేసముద్రంలోని టిడబ్ల్యు గురుకుల పాఠశాలలో నేషనల్ హ్యూమన్‌రైట్స్ సంఘం ఆధ్వర్యంలో బాలల దినోత్సవాన్ని నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో రేపల్లెవాడ స్కూల్ హెచ్ఎం ముడిగ రాంచందర్, ఎస్‌సిఆర్‌పి సుధాకర్,




జెజ్జరి వెంకటేశ్వర్లు, కేసముద్రంలో ఎంపిడిఓ రోజారాణి, వైస్‌ప్రిన్సిపాల్ స్వప్న, సింగిల్‌విండో వైస్‌చైర్మన్ అంబటి మహేందర్, హ్యూమన్‌రైట్స్ సంస్థ అధ్యక్షుడు కొనకటి మహేందర్‌రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ పానుగంటి విష్ణువర్థన్ పాల్గొన్నారు.

## పొనుగోడు పాఠశాలలో దంత వైద్యశిబిరం

*గూడూరు, నవంబర్ 14, ప్రభాతవార్త*

మండలంలోని పొనుగోడు జెడ్పీహైస్కూల్‌లో సోమవారం గూడూరు సిహెచ్‌సి డెంటల్ సర్జన్ మట్ట భరత్‌రెడ్డి ఆధ్వర్యంలో ఉచిత దంత వైద్య శిబిరం నిర్వహించారు. బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన ఈ వైద్యశిబిరం ప్రారంభం సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించడంతో పాటు కేక్ కట్ చేసారు. అనంతరం విద్యార్థులకు దంత పరీక్షలు నిర్వహించిన దంత వైద్యుడు భరత్‌రెడ్డి పిల్లలకు పిప్పిపళ్లు రాకుండా ఉపయోగపడే ఫ్లోరైడ్ టూత్‌పేస్టులను విద్యార్థులకు ఉచితంగా అందజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దంతర సంరక్షణ కొరకు అవలంబించాల్సిన విధానాల గురించి వివరించారు. దంత సంరక్షణ గురించి కొంతమంది పెద్దలు అవగాహన లేకుండా సొంత అపోహలను ఇతరులపై రుద్దుతున్నారని అన్నారు. దంత ఆరోగ్యం పట్ల పిల్లలు, వారి తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ద చూపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్‌సి సూపరిండెంట్ వీరన్న, హెచ్ఎం పూల్‌సింగ్‌తో పాటు ఉపాధ్యాయబృందం, ఎస్ఎంసి చైర్మన్ జమీల్, కోరె అయిలయ్య తదితరులు పాల్గొన్నారు.



## విద్యుద్ఘాతంతో వ్యక్తి మృతి

*గంగారం, నవంబర్ 14, ప్రభాతవార్త*

మండలంలోని తిరుమలగండి గ్రామానికి చెందిన ఈసం సారయ్య (40) సోమవారం విద్యుద్ఘాతానికి గురై మృతి చెందాడు. గ్రామస్తులు తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. సారయ్య సోమవారం తన వ్యవసాయబావి వద్దకు వెళ్లి నీరు పారించడం కోసం విద్యుత్ మోటర్ వద్దకు వెళుతున్న క్రమంలో విద్యుత్ తీగ తగలడంతో విద్యుద్ఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడికి భార్య, కుమారుడు, కూతురు ఉన్నారు. సారయ్య మృతితో గ్రామంలో విశాద ఛాయలు అలుముకున్నాయి.






## గంగారం మండలంలో పర్యటించిన సీతక్క

*గంగారం, నవంబర్ 14, ప్రభాతవార్త*

ములుగు ఎమ్మెల్యే డాక్టర్ ధనసరి సీతక్క సోమవారం గంగారం మండలంలోని పలు గ్రామాలలో పర్యటించారు. ఈ సందర్భంగా కామారం,



చింతగూడెం గ్రామాలలో రూ.2 కోట్లతో నిర్మాణం చేపడుతున్న బిటి రోడ్ల పనులను ప్రారంభించారు. అనంతరం ఇటీవల అటవీ బీట్ అధికారి చేతిలో దాడికి గురైన విలేకరి పల్లె సురేష్‌ను కలిసి పరామర్శించారు. పిహెచ్‌డి పట్టా పొందిన తర్వాత తొలిసారిగా మండలాన్ని సందర్శించిన సీతక్కను మండల అధికారులు, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయ సంఘాలు, వ్యాపారుల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. గజమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమాల్లో ఎంపిపి సువర్ణపాక సరోజన, జెడ్పీటీసి ఈసం రమ, వైస్‌ఎంపిపి మూడిగ వీరభద్ర, తహసిల్దార్ సూర్యనారాయణ, ఎంపిడిఓ పులి వెంకటేశ్వర్లు, సరపంచులు సారక్క, వెంకటలక్ష్మి, సాంబయ్య, సారాలక్ష్మి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జాడి వెంకటేశ్వర్లు, కొమురయ్య, పురుషోత్తం పాల్గొన్నారు.

## విద్యార్థులకు ప్లేట్లు పంపిణి చేసిన ఉపాధ్యాయుడు

*గూడూరు, నవంబర్ 14, ప్రభాతవార్త*

తన పాఠశాలకు చెందిన విద్యార్థులు మధ్యాహ్న భోజనం చేసేందుకు ప్లేట్లను ఉచితంగా అందజేసాడు ఓ ఉపాధ్యాయుడు. సమాజిక సేవా దృక్పథం కలిగిన ఈ ఉపాధ్యాయుడు తన సేవా కార్యక్రమాలలో భాగంగా ఈ పంపిణి చేపట్టాడు. మండలంలోని గాజులగట్టు శివారు పాటిమీదిగూడెం ప్రాథమిక పాఠశాలలో పని చేస్తున్న ఉపాధ్యాయుడు వాంకుడోతు గోపినాథ్ బాలల దినోత్సవం సందర్భంగా సోమవారం తమ పాఠశాల విద్యార్థులకు తన స్వంత డబ్బు వెచ్చించి ఖరీదు చేసిన భోజన ప్లేట్లను (స్టీల్) ఉచితంగా అందజేసాడు. ఇటీవల అకాల మరణం చెందిన తన సోదరుడు అర్జున్‌పమార్ జ్ఞాపకార్థం ప్లేట్ల పంపిణి చేపట్టినట్లు గోపినాథ్ తెలిపారు. ఇదే రోజు అంతకు ముందు గ్రామానికి చెందిన ఓ నవజాత శిశువు ఇటీవల హఠాన్మరణానికి గురికాగా ఆ కుటుంబానికి కూడా రూ.1000ల ఆర్థికసాయాన్ని విద్యార్థుల సమక్షంలో అందజేసారు. ఈ కార్యక్రమాలో పాఠశాల హెచ్ఎం వేణు, ఉపాధ్యాయులు శ్రీను, రవి పాల్గొన్నారు.



# బాలల బంగారు భవిష్యత్‌కోసం సీఎంకేసీఆర్ బాటలువేస్తున్నారు

## మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :
నేటి బాలలే రేపటి పౌరులు అనే మాటలను నిజంచేస్తూ సీఎం కేసీఆర్ నేతృత్వంలో తెలంగాణ రాష్ట్రంలో బాలల బంగారు భవిష్యత్‌కోసం బాటలు వేస్తున్నారని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. జనగామ జిల్లా దేవరుప్పుల మండలకేంద్రంలోగల కస్తూర్బా స్కూల్‌లో బాలల దినోత్సవం సందర్భంగా మంత్రి దయాకర్‌రావు కేక్ కట్‌చేసి వేడుకల్లో పాల్గొన్నారు. అనంతరం దేవరుప్పులలోని ఓ స్కూల్‌లోని విద్యార్థులకు చాక్లెట్లను పంపిణీ చేశారు. వేర్వేరుగా జరిగిన ఈ కార్యక్రమంలో మంత్రి దయాకర్‌రావు పిల్లలతో కలిసి కింద కూర్చొని వారితో కలిసిపోయి మాట్లాడారు. ఈసందర్భంగా రాష్ట్ర ప్రజలకు, నియోజకవర్గ ప్రజలకు బాలలకు బాలల దినోత్సవ శుభాకాంక్షలను తెలియచేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ భారత తొలి ప్రధాని, పిల్లలకు ఇష్టమైన చాచానెహ్రూ జన్మదినం సందర్భంగా బాలల దినోత్సవంగా జరుపుకుంటున్నామని తెలిపారు. నేటి బాలలే రేపటి పౌరులు అనే మాటలను నిజం చేస్తూ సీఎం కేసీఆర్ నేతృత్వంలో తెలంగాణ రాష్ట్రంలో బాలల బంగారు భవిష్యత్‌కోసం బాటలు వేస్తున్నారని అన్నారు. శిశువు గర్భంలో పడినప్పటి నుంచి పెరిగి పెద్దయ్యేవరకు ప్రతీ దశలో తెలంగాణ ప్రభుత్వం అన్నివిధాల అండగా నిలబడుతూ వారి సమగ్ర వికాసానికి కృషి చేస్తుందన్నారు. బాల్యం ఒక అమూల్యమైన అనుభవం అని, బాలలు పరిమళించే గులాబీలు అని సూచించారు. వారి హక్కులను కూడా కాపాడాలని ప్రజలను కోరారు. తల్లిదండ్రులు, టీచర్లు చెప్పినట్లుగా విని పిల్లలు బాగా చదువుకుని అభివృద్ధి బాటలో పయనించాలన్నారు. కార్యక్రమంలో జడ్పీచైర్మన్ పాగాల సంపత్‌రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.





ప్రజావాణిలోని దరఖాస్తులను

# సత్వరమే పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య




ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :
గ్రీవెన్స్‌లో స్వీకరించిన వినతులను వెంటనే పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్‌లో జిల్లా వ్యాప్తంగా 60దరఖాస్తులను అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ప్రపుల్‌దేశాయ్‌తో కలిసి జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య ప్రజల నుంచి స్వీకరించారు. ఈసందర్భంగా ప్రజావాణిలో వచినచన దరఖాస్తులు ఆయా శాఖల అధికారులు వెంటనే పరిష్కరించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని, దీనిని దృష్టిలో పెట్టుకుని సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రజావాణిలో జనగామ, స్టేషన్‌ఘన్‌పూర్ ఆర్డీవోలు మధుసూదన్, కృష్ణవేణి, డీఆర్‌డీవో పీడీ జి.రాంరెడ్డి, కలెక్టరేట్ పరిపాలన అధికారి మన్సూర్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాధనం వృదా

## పల్లె ప్రకృతి ఆనవాళ్లే కనపడడం లేదు...
## పాలకుల గ్రామాధికారుల నిర్లక్ష్యం.
## ఉన్నతాధికారుల పట్టింపు లేదు..



నడికూడ,ప్రభాతవార్త:
రాష్ట్ర అగ్ర నాయకుల సొంత గ్రామం హన్మకొండ జిల్లా నడికూడ మండలంలోని నర్సక్కపల్లి గ్రామంలో అబివృద్ధి కానరావడం లేదని గ్రామ ప్రజలు వాపోతున్నారు.ప్రభుత్వం గ్రామాల ప్రజలకు ఆహ్లాద వాతావరణం కోసం ప్రతీ పల్లెలో పల్లె ప్రకృతి వనాలు ఏర్పాటు చేయడం జరిగింది.కాని నర్సక్కపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన పల్లె ప్రకృతి వనం ఆనవాళ్లే కనపడడం లేదు.ఊరికి దూరంలో చెరువు శిఖంలో ఏర్పాటు చేసిన పల్లె ప్రకృతి వనం గ్రామ ప్రజలకు ఉపయోగకరంగా లేదని గ్రామస్తులు వాపోతున్నారు. వైకుంఠదామం, పల్లె ప్రకృతి వనాలు పక్కపక్కనే చెరువు శిఖంలో ఏర్పాటు చేశారు.అంతే కాకుండా ప్రకృతి వనంలో పెంచాల్సిన చెట్లు కనపడడం లేదు.కేవలం కోనోకార్పస్ మొక్కలు మాత్రమే వనంలో ధర్శనమిస్తున్నాయి.ప్రజాదనాన్ని వృదా చేస్తున్నారని పలువురు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.అంతే కాకుండా మండల పరిదిలో ఏర్పాటు చేసిన వనాలు సైతం నిర్వహణ లేక నిరూపయోగంగానే మారుతున్నాయి.వాటికి నిర్వహణ లేక వనాల్లో గడ్డి పెరిగి అద్వానంగా మారాయి.గ్రామాల్లో అభివృద్ధి పేరిట లక్షలు ఖర్చు చేస్తున్నామని చెబుతున్నా ఆ విదంగా అభివృద్ధి కనపడడం లేదని మండల ప్రజల నుండి విమర్శలు వినబడుతున్నాయి.గ్రామాల్లో ఎన్నికైన పాలకులు అధికార పార్టీకి చెందిన వారు కావడంతో జిల్లా ఉన్నతాదికారులు కూడా చూసీచూడనట్టు వ్యవహరిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు..ఇప్పటికైనా గ్రామాల అభివృద్ధిపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న పాలకులు అధికారులపై చర్యలు తీసుకొని ప్రజాధనం వృదా కాకుండా ప్రజలకు ఉపయోగపడే విదంగా పనులు జరిగేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

### ఊరికి దూరంలో ఉండి ప్రజలకు ఉపయోగం లేదు- తిరుపతి యాదవ్ నర్సక్కపల్లి గ్రామం(కేయు జాక్ చైర్మన్)



గ్రామంలో ఏర్పాటు చేసిన పల్లె ప్రకృతి వనం ఊరి దూరంగా ప్రజలకు ఏ మాత్రం ఉపయోగకరంగా లేదని గ్రామానికి చెందిన తిరుపతి యాదవ్ అన్నారు.పల్లె ప్రకృతి వనంలో ఉండాల్సిన చెట్టు కాకుండా అనారోగ్యానికి గురి చేసే కోనోకార్పస్ చెట్టు మాత్రమే ఉన్నాయి.ఏ మాత్రం నిర్వహణ కనపడడం లేదు.పాలకులు అధికారులు ప్రజాధనాన్ని వృదా చేశారు.చెరువు శిఖంలో కట్టిన వైకుంఠ దామం,పల్లె ప్రకృతి వనంపై కట్టారు గ్రామంలో అభ్యతరాలు తెలిపారన్నారు.రాష్ట్ర స్థాయిలో పేరున్న నాయకులు గ్రామంలో ఉన్నప్పటికీ గ్రామంలో అభివృద్ధి కనపడడం లేదని ఆరోపించారు.

# బాల్యంలో స్మృతులు మరపురానివి

## బాలలందరూ మధుర జ్ఞాపకాలుగా మిగిల్చుకోవాలి
## జిల్లా కలెక్టర్ కె. శశాంక



మహబూబాబాద్, నవంబర్ 14, ప్రభాతవార్త:
బాల్యంగా ఉన్న సమయంలో చేసిన కొన్ని పనులు ఎప్పటికీ మర్చిపోలేమని అలాంటి మధుర జ్ఞాపకాలను బాలలందరూ గుర్తుంచుకోవాలని జిల్లా కలెక్టర్ కె. శశాంక అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని గిరిజన భవనంలో స్వర్గీయ మాజీ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకొని జిల్లా మహిళా శిశు సంక్షేమ ఆధ్వర్యంలో బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ బాలలందరూ కలిసి మెలిసి విద్యతో పాటుగా క్రీడలు సంస్కృతి కార్యక్రమాలు, సామాజిక సేవా కార్యక్రమాలలో పాల్గొని రాణించాలన్నారు. శారీరకంగా, మానసికంగా ఉన్నప్పుడే విద్యలో రాణిస్తామన్నారు. ఇటీవల కేసముద్రం ప్రాంతంలో జరిగిన కారు ప్రమాదంలో వివేకానంద పాఠశాలకు చెందిన రంజిత్, నునావత్ సింధులు ప్రాణాలకు తెగించి ముగ్గురుని కాపాడడం జరిగిందని, ఈ సందర్భంగా వారిని అభినందిస్తున్నానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖాధికారి నర్మద, విద్యా శాఖాధికారి అబ్దుల్ హై, ఇంటర్మీడియట్ విద్యాధికారి సత్యనారాయణ, బాలల పరిరక్షణ కమిటీ చైర్మన్ నాగవాణి, సభ్యులు అశోక్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ అధికారులను అడ్డుకున్న తండావాసులు

## అధికారుల పట్ల తండావాసుల దురుసు ప్రవర్తన... పోలీస్‌స్టేషన్‌లో విద్యుత్ అధికారుల ఫిర్యాదు

చెన్నారావుపేట, నవంబర్ 14, ప్రభాతవార్త
మీటర్లు ఉన్నాయో లేవో అని గృహాల సందర్శణకు వెళ్లిన విద్యుత్ అధికారులపై గిరిజనులు అడ్డుకున్న సంఘటన మండలంలోని శంకరంతండా గ్రామంలో సోమవారం ఉదయం నెలకొంది. లింగగిరి విద్యుత్ సబ్‌స్టేషన్, పరిధిలో 11కేవి విద్యుత్ ఫీడర్ పరిధిలో విద్యుత్ కనెక్షన్లు ఎంత మేరకు ఉన్నాయో తెలుసుకునేందుకు గాను సంబంధిత అధికారులు పోల్ టూ పోల్ తనిఖీలు చేపట్టారు. ఇందులో భాగంగానే అధికారుల బృందం శంకరంతండా, బాపునగర్, వాయిల్‌తండా, కందిగడ్డ, తోపనగడ్డతండాల్లో తనిఖీలు కొనసాగించారు. శంకరంతండాలో నర్సంపేట ఏఇ బండారి రామకృష్ణతో పాటు సిబ్బంది తనిఖీలు చేస్తున్న క్రమంలో స్థానిక గిరిజనులు వారిని అడ్డుకున్నారన్నారు. విద్యుత్ మీటర్లు లేకుండా విద్యుత్ ఎలా వాడుకుంటున్నారని వారితో మాట్లాడసాగారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు మీటర్లు తీసుకోవాలని చెబుతుండగానే స్థానికులు వారిపై దౌర్జన్యం చేశారన్నారు. ఈ ఘటనలో ఎఇ రామకృష్ణను నెట్టివేయడంతో కళ్లద్దాలు పగిలాయన్నారు. అంతేగాక సిబ్బంది సెల్‌ఫోన్ లాక్కొని ఇబ్బందులకు గురి చేశారన్నారు.





### చర్యలు తీసుకోవాలంటూ పోలీసులకు పిర్యాదు...

కాగా ఈ ఘటనలో తనిఖీ కోసం వెళ్లిన అధికారులంతా తిరుగు ప్రయాణం అయ్యారు. విషయం తెలుసుకున్న సంబంధిత విద్యుత్ ఉన్నతాధికారులు చెన్నారావుపేటకు తరలివచ్చారు. దౌర్జన్యానికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని స్థానిక మండల ఎఇ వాంకుడోతు జోగానంద్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కాగా దౌర్జన్యాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని సంబంధిత అధికారులు పేర్కొన్నారు. దీనిపై పోలీసులు సమగ్ర విచారణ చేపట్టి బాద్యులపై చర్యలు తీసుకొని విద్యుత్ సిబ్బందికి భద్రత కల్పించాలని నర్సంపేట డీఇ సందానందం, ఏడిఇలు మచ్చ ఐలయ్య, తలపతిరావు, అమ్రూర్‌తో పాటు సిబ్బంది పేర్కొన్నారు.